ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# ప్రభాతవార్త

సోమవారం 18, సెప్టెంబర్ 2023 16 పేజీలు



2 లో..

## కొలువుదీరిన..

తొమ్మిది రోజుల పాటు గ్రామాల్లో గణపయ్య సందడి

# గణ నాథులు

ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన మండపాలు

ముడి సరుకుల ధరల పెరుగుదలతో పెరిగిన విగ్రహాల ధరలు



## ప్రగతి పథంలో మనదే

# ప్రథమ స్థానం

2వ పేజీలో...

ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన మంత్రి



ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త: పోరాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రగతి పథంలో మనదే ప్రథమ స్థానం అని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ప్రజల మధ్య ఐక్యతను కాపాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. జాతీయ సమైక్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం(ఐడీఓసీ)లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, ప్రజలకు సమైక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంఅవతరించిన అతి తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 77 ఏళ్ల అభివృద్ధి జరిగిందన్నారు. జాతీయ సమైక్యత అంటే వివిధ ప్రజల మధ్య వివిధ సంస్కృతిల మధ్య సమైక్యత అని అన్నారు. ప్రజల మధ్య ఐక్యతను కాపాడుతూ ప్రభుత్వ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికీ చేరేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని,





## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా భారీ ర్యాలీ

-పార్టీలకు అతీతంగా తరలివచ్చిన అభిమానులు

ఖమ్మం, ప్రభాతవార్త

టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా ఆదివారం ఖమ్మంలో ఆయన అభిమానులు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. రాజకీయాలకు అతీతంగా జరిగిన ఈ ర్యాలీలో బాబు మద్ధతుదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బైపాస్ రోడ్డులోని ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పెవిలియన్ గ్రౌండ్ వరకు సాగింది. కాగా ఈ నిరసన ర్యాలీలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




16లో..

## వీర తెలంగాణ వాస్తవ చరిత్రను వక్రీకరిస్తే

# చరిత్ర ద్రోహులుగా మిగులుతారు

భద్రాచలం ప్రభాతవార్త: వీర తెలంగాణ సాయుధ పోరాట వాస్తవ చరిత్ర వక్రీకరిస్తే చరిత్ర ద్రోహులుగా మిగులుతారని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవంలో భాగంగా స్థానిక గోదావరి బ్రిడ్జి నుండి అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాయుధ పోరాట వార్షికోత్సవ సభను నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో తమ్మినేని మాట్లాడారు.

# కొలువుదీరిన గణనాధులు

**తొమ్మిది రోజుల పాటు గ్రామాల్లో సందడి వాతావరణం**

**ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన మండపాలు**

**-ముడి సరుకుల ధరల పెరుగుదలతో పెరిగిన విగ్రహాల ధర**

ప్రభాతవార్త, ఖమ్మం

నవరాత్రి ఉత్సవాలకు గణనాధులు సిద్ధం అయ్యారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వాడవాడలా ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన మండపాలలో గణేశ్ విగ్రహాలు ఏర్పాటు చేశారు. నేటి నుంచి తొమ్మిది రోజుల పాటు రోజుకో రీతిలో గణనాధులు పూజలందుకోనున్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ చోటు చేసుకోకుండా పోలీస్ అధికారులు ఇప్పటికే పలు మార్లు ఉత్సవ కమిటీలతో సమావేశాలు ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు.

వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాల అమ్మకం కోసం సుమారు 6నెలల క్రితం నుండే తయారీదారులు విగ్రహాల తయారీ చేపట్టి ప్రత్యేక షెడ్‌లలో ఏర్పాటు చేసి విక్రయాలు చేపట్టారు. ప్రతి సంవత్సరం పెరుగుతున్న ముడి సరుకుల ధరలకు అనుగుణంగా విగ్రహాల ధరలు రావడం లేదని అమ్మకందారులు విచారం వ్యక్తం చేస్తున్నారు. విగ్రహాల తయారీకి ఉపయోగించే కొబ్బరిపీచు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, పౌడర్, రంగులు తదితర ముడి సరుకులుగతంలో కన్నా 30శాతం ధరలు పెరిగాయని, దీనికితోడు విగ్రహాలను తయారు చేయడానికి రాజస్థాన్, మహారాష్ట్ర నుండి కూలీలనుతెప్పించుకోవడంతో కూలీ రేట్లు పెరగడం, ముడి సరుకు రవాణా ఛార్జీలు, కూలీధరలు పెరగడంతో ఊహించినంత లాభాలు రావడం లేదని స్థానిక తయారీదారులు తెలిపారు. తయారీకి పెరిగిన ధరలకు అనుగుణంగా విగ్రహాల ధరలను పెంచి అమ్మలేకపోతున్నామని వినియోగదారులు పాత ధరలకే కావాలని అడుతున్నారని తెలిపారు. గతంలో జిల్లా డివిజన్ కేంద్రాలలో మాత్రమే విగ్రహాలు తయారు చేసి అమ్మేవారని గత నాలుగైదు సంవత్సరాల నుండి మండల కేంద్రాలలో కూడా తయారు చేసి విక్రయిస్తుండటంతో భక్తులకు విగ్రహాలు అందుబాటులోకి వచ్చాయి. అంతేగాకుండా ఇతర ప్రాంతాలలో తయారు చేసిన విగ్రహాలను సైతం విక్రయదారులుకొనుగోలు చేసి భక్తులకు అందుబాటులో ఉండే విధంగా అమ్ముతున్నారు. పోలీస్ అధికారులు రాజకీయ పార్టీల నాయకులతో నవరాత్రి ఉత్సవాలనిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలని సూచించారు.

అసెంబ్లీ ఎన్నికలు త్వరగా ఉంటాయ ని ఊహించి ఆయా పార్టీల అభ్యర్థులు గ్రామాలలో విగ్రహాలు విరాళంగా అందజేస్తారని ప్రజలు వేచిచూసారు. విగ్రహాల విరాళంగా ఇవ్వడానికి రాజకీయ పార్టీల అభ్యర్థులు ముందుకు రాకపోవడంతో చవితి ఉత్సవాల నిర్వాహకులే కొనుగోలుకు ముందుకు వచ్చారు. పండుగ వేళ ఆయా వీధులలో, గ్రామాలలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు విగ్రహాల కొనుగోళ్లలో నిమగ్నమయా ్యరు. నవరాత్రులు నిర్వహించే నిర్వాహకులు మంటపాలు అందంగా ఏర్పాటు చేశారు.

# ఆయిల్‌ఫాం సాగుకు ప్రభుత్వం పెద్దపీట



మోత్కూరు ప్రభాతవార్త : మోత్కూరు మండలం సదర్షాపురం గ్రామ రైతు చిలుకల కోటిలింగం వ్యవసాయ క్షేత్రంలో 5.20ఎకరాల్లో ఆయిల్న పామ్ మొక్కలను నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి హాజరై, మొదటి మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు పెద్దపీట వేసిందని, రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగను విస్తరించి సబ్సిడీలపై రైతులకు మొక్కలను అందజేస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలను నాటుకున్న తరువాత అంతర్ పంటలు పత్తి, కంది ఇతరతర మెట్ట పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని, ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే రైతులు డ్రిప్, మొక్కలకు డిడిలు కట్టి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షులు కొండ సోమల్లు, అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్, హార్టికల్చర్ అధికారి సైదులు ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారి మమత, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కోర్టు బిల్డింగ్ నిర్మాణ పనులను పూర్తి చేయాలి

- ప్రాంగణంలో పారిశుధ్ధ్య పనులు చేపట్టాలి
- హైకోర్టు న్యాయమూర్తులు వినోద్‌కుమార్, లక్ష్మణ్



నల్లగొండటౌన్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : ఆర్ అండ్‌బి అధికారులు బిల్ ్డంగ్ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టాలని హైకోర్టు న్యాయమూర్తులు వినోద్‌కుమార్, లక్ష్మణ్ సూచించారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్మిస్తున్న నాలుగు కోర్టు హాల్‌ల భవన నిర్మాణ పనులను ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లా ఫోర్ట్ ఫోలియో న్యాయమూర్తి సుధాలతో పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన కోర్టు భవనంలో పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేయాలన్నారు. కోర్టు ప్రాంగణంలో పారిశుద్ధ ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్‌కు సూచించారు. ఆదివారం జిల్లా కోర్టు సందర్శనకు వచ్చిన హైకోర్ట్ న్యాయమూర్తులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు, అదనపు న్యాయమూర్తులు, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర ్ణన్, జిల్లా ఎస్‌పి.అపూర్వరావులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు జిల్లా కోర్టు సముదాయంలో నిర్మిస్తున్న నాలుగు కోర్టుహాల్స్ బిల్ ్డంగ్ నిర్మాణ పనులను పరిశీలించి చర్చించారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో హైకోర్ట్ న్యాయమూర్తులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అదనపు న్యాయమూర్తులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హైకోర్ట్ రిజిస్ట్రార్ ఎన్.నర్సింగరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు, అదనపు జడ్జిలు జయరాజు, తిరుపతి, సంపూర్ణ, ఆనంద్, జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర ్ణన్, జిల్లా ఎస్‌పి.అపూర్వరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి రఘుపతి, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మాతంగి వీరబాబు, ఆర్‌అండ్‌బి అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుప్త నిధుల కోసం పురాతన ఆలయంలో తవ్వకాలు



నూతనకల్ 17 ప్రభాతవార్త :

గుప్త నిధులు ఉన్నాయనే అనుమానంతో పురాతన ఆలయాలనే టార్గెట్ చేసుకొని గుర్తు తెలియని దుండగులు గుప్త నిధుల తవ్వకాలు జరుపుతున్నారు. దానిలో భాగంగానే నూతనకల్ ఆవాస గ్రామమైన రామలింగపురం పరిధిలోని పాత ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు క్షుద్ర పూజలు నిర్వహించి మద్యపానం సేవించి ఆలయంలో తవ్వకాలు జరిపినట్లు స్థానికులు తెలిపారు. పురాతన ఆలయాలలో ఇలాంటి క్షుద్ర పూజలు నిర్వహణ జరుగుతుండడంతో గ్రామంలో ఏలాంటి ఆశ్చర్య సంఘటనలు చోటు చేసుకుంటాయోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇలాంటి చర్యలు చోటు చేసుకోకుండా అధికారులు చొరవ తీసుకోని ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నారు.

# ప్రథమ స్థానం

**(మొదటి పేజీ తరువాయి..)**

తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఆనాటి పోరాట గుర్తులు నేడు సీజవంగా ఉన్నాయని, నాటి పోరాటానికి ప్రాతినిధ్యం వహించిన మహనీయులను స్మరించుకుందామన్నారు. అనంతరం కలెక్టరేట్ హాల్ నందు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవ కార్యక్రమంను మంత్రి పువ్వాడ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లాల అదనపు జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కలెక్టర్‌లు సత్యప్రసాద్, మధుసుధన్ నాయక్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

ప్రభాతవార్త సూర్యాపేట :

రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. జ్ఞానం, లక్ష్యసాధన, నైతిక విలువలు, ప్రకృతి పరిరక్షణ తదితర సుగుణాలను వినాయకచవితి పండుగ నేర్పుతుందని మంత్రి పేర్కొన్నారు. సకలశాస్త్రాలకు అధిపతిగా బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా భక్తి శ్రద్ధలతో ఘననాధున్ని ఆరాధిస్తారన్నారు. శాంతి, సౌభాతృత్వాన్ని వెల్లివిరిసేలా ప్రజలంతా ఆనందోత్సహాలతో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలన్నారు.ప్రతి ఒక్కరు చేపట్టిన పనులు నిర్వి ఘ్నంగా పూర్తయ్యేలా విఘ్నేశ్వరున్ని పూజించాలని మంత్రి పేర్కొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:

తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యాదాద్రీషుని సేవలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మర్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు.ఈయనకు దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం దేవస్థాన సిబ్బంది శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## అధికారం కోసం పాకులాడుతున్న కాంగ్రెస్, బిజెపి : మంత్రి జగదీష్

ప్రభాతవార్త సూర్యాపేట :

గడిచిన 75 ఏండ్ల కాలంలో దేశానికి, రాష్ట్రానికి బిజెపి, కాంగ్రెస్ పాలనలో ఒరిగిందేమి లేదని తిరిగి రెండు పార్టీలు అధికారం కోసం పాకులాడుతున్నాయని రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలో ఆదివారం జరిగిన పెన్‌పహాడ్, ఆత్మకూర్ మండలాల బిఆర్ఎస్ బూత్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన దిశానిర్ధేశం చేశారు. అభివృద్ధే లక్ష్యంగా బిఆర్ఎస్ ముందుకెళ్తుంటే అధికారం కోసం కాంగ్రెస్, బిజెపిలు ప్రయత్నిస్తున్నాయన్నారు. తొమ్మిదేండ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం గణణీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జాగ్రత్తగా వ్యవహరించకపోతే భవిష్యత్ అంధకారం అవుతుందన్నారు. రైతుబంధుకు లక్షా 2 వేల కోట్లు నిధులను ఖర్చు చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమప థకాలను ఆయన వివరించారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్యప్రచారాలను ఎప్పటికప్పుడు తిట్టుకుంటారని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నర్సింహారెడ్డి, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, ఎంపిపిలు బిక్షం, స్వర్ణలత, జడ్‌పిటిసి అనిత, నాయకులు యుగేందర్, నర్సింహరావు, సీతరాంరెడ్డి, ప్రసాద్, జానకి, సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై ప్రసాద్

*వైరా, సెప్టెంబర్17, ప్రబాతవార్త:*

సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వైరా ఎస్సై మేడా ప్రసాద్ అన్నారు. ఆదివారం వైరాలో పోలీస్‌స్టేషన్ ఆవరణలో సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మేడా ప్రసాద్ మాట్లాడుతూ లోన్ వ్యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వసేనత వాటి పట్ల జాగ్రత్తగా ఉండి ముందుకు పోవాలని తెలిపారు. అదేవిధంగా ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపుతామని, మీ ఫోన్ నెంబర్ తీసుకొని అవతల వ్యక్తులకు వన్ రూపాయి కొడతామని చెపినప మీ పాస్‌వర్డ్ తీసుకొని మిమ్మల్ని మోసం చేస్తారని, అలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని, వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఇటీవల కొంతమంది



మహిళలతో ఫోన్ కాల్ చేయించి తర్వాత వారి ద్వారా ఇతర వ్యక్తుల నుండి ఫోన్ చేయించి మీరు పలాన మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడారని, మీ ఫొటోస్ మా వద్ద ఉన్నాయంటూ బెదిరింపులకు పాల్పడతారని, బ్లాక్‌మెయిల్ చేస్తారని, అందుకనే ప్రతిఒకనకరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా సైబర్ క్రైమ్‌కు సంబంధించిన విషయం జరిగినప్పుడు డయల్ 1930 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్సై మేడా ప్రసాద్ తెలిపారు.

# రామ్మూర్తి నాయక్ ఆధ్వర్యంలో హైదరాబాద్ తరలిన కాంగ్రెస్ శ్రేణులు

*వైరా, సెప్టెంబర్17, ప్రబాతవార్త:*

హైదరాబాద్ సరిహద్దు ప్రాంతం తుక్కుగూడ నందు నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, పిసిసి సభ్యులు ధరావత్ రామ్మూర్తినాయక్ ఆధ్వర్యంలో భారీగా 200 కార్లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. వైరాలో ముందుగా స్థానిక కాంగ్రేసన పార్టీ కార్యాలయం వదనద భారీ వాహన ర్యాలీకి ధరావత్ రామ్మూర్తి నాయక్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావులు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ర్యాలీ స్థానిక క్రాస్ రోడ్డు వరకు నిర్వహించి భారత రాజానయంగ నిర్మాత డాక్టర్ బిఆర్ఎస్ అంబేద్కర్, భారతరత్న స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల కల తెలంగాణ రాష్ట్రాన్ని మనకు



ఇచ్చిన దేవత సోనియాగాంధి అని, హైదరాబాద్‌లో జరిగే విజయభేరి సభలో సోనియాగాంధి, రాహుల్‌గాంధి, మల్లికార్జున్ ఖరేనత తదితరులు పాల్గొన్నారు. ఈ సభకు వైరా నియోజవకార్గల నుంచి దాదాపు 200 కార్లలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను తరలిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, కొణిజర్ల మేజర్ గ్రామ సర్పంచ్ సూరంపల్లి రామారావు, నాయకులు కట్ల సంతోష్, నంద్రు నాగరాజు, నున్నా కృష్ణ్య, ఒప్పర్ల ఆనందప్రసాద్, గోపాల్, రేచర్ల రాముడు, పాణ్యం భాస్కర్, వీరబాబు, గోపి, సుదర్శన్, కిరణ్, గొల్లమందల సుధాకర్, వెంపటి రంగారావు, కట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మేజర్ పంచాయతీలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొని చీపురు పట్టుకొని ఊడ్చారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ చెత్తను రోడ్లపై వేయకుండా పారిశుద్ధ్యానికి సహకరించాలని అన్నారు. అదే విధంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ



పంఆచయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

*కామేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :*

భారత ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా జిల్లా అధ్యక్షులు సోమ సుందర్, అసెంబ్లీ కన్వీనర్ గోపికృష్ణ గౌడ్, ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థిగా బరిలో ఉన్న భట్టు నాగేశ్వరరావు, ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ జాతీయ కోశాధికారి వెంకన్న, జగన్నాథం, హరినాయక్, మండల గ్రామ నాయకులు ఆదివారం దేవాలయంలో పూజలు



నిర్వహించారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. నరేంద్రమోడీ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని, అలాంటి మహా నాయకుడు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించి పండ్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని వివేకానంద యూత్ రజాత్ కోరి శ్రావణ్, యాకూబ్, అఖిల్, ప్రణయ్, చిన్న, అభి, 4వ వార్డు ఇల్లందు వారికి ఇల్లందు బరిలో ఉన్న నాగేశ్వర్‌రావు, తమ వంతు పూజలకు గాను సహాయం అందించారు.

## 6వ రోజుకు రిలే నిరాహార దీక్షలు

సారపాక: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ టీడీపీ, ఐటీసీ టీఎన్‌టీయూసీల ఆధ్వర్యంలో సారపాక ప్రధాన కూడలిలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం 6వ రోజుకు చేరుకున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండించారు. ఈ కార్యక్రమంలో పోలినేడి వెంకటరామారావు, సూదిపాక రాజబాబు, గల్లా రామకృష్ణ, ఆకుమల్లా రామకృష్ణ, ముత్యం, టీడీపీ అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## ఆర్ధిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

*మధిర, సెప్టెంబర్17 ప్రభాతవార్త*

మధిర పట్టణం రాయపట్నం బైపాస్‌రోడ్ ప్రాంతంలో సిరిసంపద అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న నారాయణ(48)అనే వ్యక్తి ఆర్దిక ఇబ్బందులతో మనస్థాపానికి గురై శనివారం అర్ధరాత్రి ఇంట్లో అందరు నిద్రిస్తున్న సమయంలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రస్తుత కృష్ణాజిల్లా మోపిదేవి పట్టణానికి చెందిన మృతుని కుటుంబం హైదరాబాద్‌లో హోటల్ ను నిర్వహించి జీవనం సాగించేది. కరోనా ప్రభావంతో తీవ్రనష్టాలను చవిచూసిన వీరు మధిర ప్రాంతంకు వచ్చి ఇదే హోటల్ వ్యాపారాన్ని చేసుకుంటున్నారు. కాగా వ్యాపారం సరిగా నడవకపోవడం, ఆర్ధికంగా ఇబ్బందులతో సతమతమౌతుండడం జరుగుతున్నదని, ఈకారణంతోనే ఇలా చేసుకుని ఉంటాడని స్థానికులు అభిప్రాయపడడం గమనార్హం. మృతునికి భార్య, ఇరువురు కుమారులున్నారు. విషయాన్ని తెలుసుకున్న మధిర పట్టణ ఎస్ఐ రాజేష్ సంఘటనాస్థలానికి వెళ్ళి పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని మధిర సిహెచ్‌సికి తరలించారు. కేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రశాంతంగా గణపతి నవరాత్రులు జరుపుకోవాలి: ఎస్సై మేడా ప్రసాద్



*వైరా, సెప్టెంబర్17, ప్రబాతవార్త:*

గణపతి నవరాత్రులు ప్రారంభంకానున్న నేపద్యంలో వైరా ఎస్సై మేడా ప్రసాద్ ఆదివారం వైరా పోలీస్‌స్టేషన్ నందు గణపతి నవరాత్రుల సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసిన నిర్వహణ కమిటీలతో ఎస్సై మేడా ప్రసాద్ మాట్లాడుతూ ప్రశాంతంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుడా గణపతి నవరాత్రులు జరిగేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని, అదేవిధంగా ప్రతి గణేశ్ మండపం వద్ద రాత్రిపూట, నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలని, ఎవరైనా తెలియని వ్యక్తులు అనుమానస్పదంగా, మండపాల వద్ద కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా వినాయక విగ్రహం ఏర్పాటు వద్ద విదునయత్ అనుమతులతో పాటు అన్ని అనుమతులు సక్రమంగా ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, గణపతి విగ్రహాల కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



*దమ్మపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:*

పలు డిమాండ్‌ల సాధనకై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్‌వాడీ టీచర్‌లు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఆదివారం సమ్మె శిబిరం వద్ద సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, అర్హత గల ఉద్యోగులనకు ప్రమోషన్‌లు కల్పించాలని, సీనియార్టీని బట్టీ వేతనంలో వ్యత్యాసం ఉండాలని, ఇంక్రిమెంట్ సౌకర్యం కల్పించాలని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్స్ పాల్గొన్నారు.




# నైజాం విముక్త స్వతంత్ర అమృతోత్సవాలు

సారపాక, (ప్రభాతవార్త):

నైజాం విముక్తి స్వాతంత్ర్య అమృతోత్సవాలలో భాగంగా సారపాక నాలుగు రోడ్ల కూడలి వద్ద అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. ముందుగా వందేమాతరం గీతం పాడారు. అనంతరం లఘు ఉద్యోగ భారతి, భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చలమారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ భవనం రాఘవరెడ్డి, వై.వెంకటేశ్వరరావు (జీఎంఎస్ వెంకటేశ్వరరావు) అప్పటి ప్రభుత్వ ఆధ్వర్యంలో రజాకార్లు చేసిన ఆగడాలను, ఏ విధంగా వారు తెలంగాణ ప్రజలను హింసించారో, కష్టపెట్టారో విషయాలను వివరంగా వివరించారు. నిజాం నిరంకుశ



పాలనలో అప్పటి ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో కంటికి కట్టినట్లు వివరించి చెప్పారు. ఎంతోమంది దేశభక్తులు తమ ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యమాలు నిర్వహించారని, వారిని అతికిరాతంగా హింసి రజాకార్లు చంపారరని, చాలా మంది మహిళలు వివస్త్రలను చేసి బతుకమ్మలు ఆడించారని, ఈ అవమానంను భరించలేక వారు ఆత్మహత్యలు చేసుకున్నారని, వారి ఆగడాలను గమనించిన అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్‌కి తెలియడంతో ఆపరేషన్ పోలో సెప్టెంబర్ 13న నిర్వహించి కేవలం ఐదు రోజుల్లో అంటే సెప్టెంబర్ 17 సైనిక చర్యతో హైద్రాబాద్ సంస్థానాన్ని నైజాం నిరంకుశ పాలనతో విముక్తి లభించిందని, 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు స్వతంత్ర్యం లభించింది. ఈ కార్యక్రమంలో నైజాం విముక్తి అమృతోత్సవ ఉత్సవ సమితి సభ్యులు బిజ్జం అశోకరెడ్డి, పి.నాగభూషణశాస్త్రి, రామారావు, గోవర్దన్, రామకృష్ణారెడ్డి, ఎం.వి.సుబ్రహ్మణ్యం, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

సారపాక, (ప్రభాతవార్త) :



సారపాక పరుశురాం పరివార్ హిందూ సంస్థ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఆదివారం శ్రీసాయి వైష్ణవి పూజా సామాగ్రి అండ్ జనరల్ షాపు దగ్గర మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరుశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ .. మట్టి గణపతిని పూజిద్దాం .. పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో ముందుకు వెళ్ళాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి సాయికిరణ్, అనిల్‌కుమార్, యోగానందరెడ్డి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్ మండల నూతన ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త) :



బూర్గంపహాడ్ మండల గౌరవ సలహదారు తాళ్లూరి శ్రీహరిబాబు అధ్యక్షతన గౌరవ అధ్యక్షుడు కందూరి శ్రీనివాసరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షుడుగా మర్రి సాంబరెడ్డి (ప్రైమ్9), ప్రధాన కార్యదర్శి తేజావత్ వినోద్‌నాయక్ (99 టీవీ), ట్రెజరర్ పోతిరెడ్డి వెంకట్రామిరెడ్డి (సాక్షి) ఎన్నుకోవడం జరిగింది. ప్రెస్ క్లబ్ సభ్యులు మారంరెడ్డి తిరుమలరెడ్డి, కోట రమేష్, చేతుల వాసు, చెన్నం హనుమంతు, రాయల వెంకటేశ్వర్లు, పాలం రాజశేఖర్‌రెడ్డి, కొప్పుల రవీందర్, తోట రామకృష్ణ, అబ్బురం, ఆవుల మహేశ్వర్‌రెడ్డి, మూల వెంకటరమణరెడ్డి, ఆవుల వెంకటరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు.

## ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలు అందజేత

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :

దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో నటరాజ్ సూపర్ మార్కెట్ యాజమాన్యం వినాయకచవితిని పురస్కరించుకుని ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను ఆదివారం పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం వినాయకచవితి పర్వదినం సందర్భంగా నటరాజ్ సూపర్‌మార్కెట్ యాజమాన్యం మట్టితో చేసిన గణపతి విగ్రహాలను ఉచితంగా భక్తులకు అందిస్తుంది. కాగా సోమవారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా సూపర్‌మార్కెట్ ఆవరణలో మట్టితో చేసిన విగ్రహాలను పలువురు భక్తులకు అందించారు. నటరాజ్ సూపర్‌మార్కెట్ యజమానులు, భక్తులకు ఉచితంగా గణపతి విగ్రహాలను అందించడం ఎంతో అభినందించదగ్గ విషయమని పలువురు భక్తులు కొనియాడారు.



## సాయుధ పోరాటానికి నాందిపలికింది ఎర్ర జెండానే

**-సిపిఐ పట్టణ కార్యదర్శి అకోజు సునీల్‌కుమార్**

భద్రాచలంఅర్బన్, (ప్రభాతవార్త):



తెలంగాణ సాయుధ పోరాటానికి నాందిపలికింది ఎర్ర జెండానే అని, నాడు నిజాం రాజుకు వ్యతిరేకంగా, దొరలు, దేశముఖులు, రజాకారులు మూకలను తరిమికొట్టి రాచరిక వ్యవస్థను అంతమొందించి, తెలంగాణను విశాల భారతదేశంలో విలీనం చేసి, స్వేచ్ఛాయుత తెలంగాణను నిర్మించింది కమ్యూనిస్టులే అని సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వరాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ గత పాలకుల మాదిరిగానే నియంతృత్వ పాలన ప్రజలు చవిచూస్తున్నారని, దొరల పెత్తనం అంతం కోసం నాడు జరిగిన వీరోచిత పోరాటం, అమరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకొని ప్రజా వ్యతిరేక పాలకులపై తిరగబడాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఇసుక రేణువంత పాత్ర కూడ బీజేపీకి లేదని, ఈ పోరాటాన్ని తామే చేసినట్లుగా చెప్పుకోవడం, ఉత్సవాలకు సిద్ధం కావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మరెడ్డి శివాజీ, లంకపల్లి విశ్వనాథ్, ఎస్‌వీఎస్ నాయుడు, శోభన్, కొలిపాక శివ, విజం నాగ సాయి తదితరులు పాల్గొన్నారు.

## చర్ల మండల కేంద్రంలో ఘనంగా విశ్వకర్మ జయంతి

చర్ల, (ప్రభాతవార్త) :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో సెప్టెంబర్ 17న విరాట్ విశ్వకర్మ జయంతి చర్ల మండల సంఘం అధ్యక్షతన జరిగిన విశ్వకర్మ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, మండల విశ్వకర్మ అధ్యక్షులు గుంటుపల్లి రమేష్‌బాబు, రాంబాబు, రత్తయ్య, నాంపల్లి నాగేంద్ర చారి, నాంపల్లి సాగర్, నాగలింగాల ఉమ శంకర్, కంచర్ల వీరాజు సుదర్శన చారి, కలిదండి రాము రమేష్, కొమ్మూరి శ్రీను, అలుగోజుచారి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి నియమాలు కరపత్రం ద్వారా విస్తృత ప్రచారం

సారపాక, (ప్రభాతవార్త) :



సారపాక పరిధిలోని సారపాక, తాళ్ళగొమ్మూరు, కోయగూడెం, గాంధీనగర్, శ్రీరాంపురం, రాజీవ్‌నగర్, భాస్కర్‌నగర్, పాత సారపాక ప్రాంతాలలో పరుశురాం పరివార్ హిందూ సంస్థ ఆధ్వర్యంలో వినాయక చవితి నియమాలు సంబంధించి కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం ఆదివారం నిర్వహించారు.ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ముత్తవరపు రాజశేఖర్ మాట్లాడుతూ .. వినాయక చవితి సందర్భంగా వినాయకుడిని ఎలా పూజించాలి అనే అంశాలపై రాబోయే భవిష్యత్తు తరాలకు వినాయక చవితి గురించి పాటించాల్సిన నియమాల గురించి కరపత్రం ద్వారా మండపాల దగ్గర ప్రతి ఒక్కరికి వివరించారు. అలాగే మండపాల దగ్గర భక్తి, పాటలు నిర్వహించడం, భజన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ప్రతి మండపం దగ్గర గోమాతకు నిర్వహించి గోమాత ప్రాముఖ్యతను హిందూ ధర్మం గురించి తెలియజేసేలా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి సాయికిరణ్, అనిల్, యోగానందరెడ్డి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

భద్రాచలంఅర్బన్, (ప్రభాతవార్త):



భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ సెంటర్ నందు జాతీయ జెండాను ఎగురవేశారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని స్థానిక బ్రహ్మణారి ఫంక్షన్ హాల్ నందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ప్రధాని ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా విశ్వబ్రాహ్మణ కుటుంబాలకు చెందిన ఐదుగురికి శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదాన శిబిరంను స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు ఏర్పాటు చేసి 10 మంది ద్వారా రక్తాన్ని అందించారు. రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రము రాజు బెహారా, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు మొక్కెర కోటేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శులు వెల్లుబోయిన వెంకన్న, ట్రిబుల్ ఎక్స్ చక్రవర్తి, నియోజకవర్గ కో కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్, నియోజకవర్గ ఫుల్ టైమర్ నరసింహారావు, మండల ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, కొంజర్ల ముక్తేశ్వరరావు, సూరత్ సుదర్శన్, గద్దం శ్రీహరి, అల్లాడి వెంకట సుబ్బారావు, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, పసుమర్తి సతీష్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పీసీ కేశవ్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ములిశెట్టి నిఖిల్, యువ మోర్చా మండల అధ్యక్షుడు అన్నం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దిన వేడుకలు





**మధిర,సెప్టెంబర్17ప్రభాతవార్త**

నిజాం నిరంకుశపాలన నుండి విముక్తిని కల్పించి తెలంగాణ ప్రాంత ప్రజలకు స్వాతంత్ర్యపు ఆనందపు ఘడియలను ప్రసాదించిన రోజును పురష్కరించుకుని ఆదివారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో వేడకకలను నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జాతీయపతాకాన్ని పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా నిజాం పాలనలో తెలంగాణ ప్రాంతం బానిసత్వాన్ని అనుభవించిందన్నారు. దేశప్రధాని జవహార్‌లాల్‌నెహ్రూ, సర్దార్‌వల్లభాయ్‌పటేల్ నేతృత్వంలో నిజాంనుండి విముక్తిని కల్పించారన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో :తెలంగాణ విమోచన దినాన్ని భారతీయజనతాపార్టీ ఆధ్వర్యంలో మధిరపట్టణంలో, ఆత్మూకర్‌రింగ్ వద్ద నిర్వహించారు. నియోజకవర్గ కన్వీనర్ ఏలూరినాగేశ్వరరావు జాతీయపతాకాన్ని అవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఆపార్టీ జిల్లా బాద్యులు చిలువేరుసాంబశివరావు, విజయరాజు, రామిశెట్టినాగేశ్వరరావు, పాపట్లరమేష్ తదితరులు పాల్గొన్నారు.

అమృత్యోత్సవకమిటి ఆధ్వర్యంలో : నైజాం విముక్త అమృత్యోత్సవ కమిటి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచనదినాన్ని నిర్వహించారు. పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద కమిటి అధ్యక్షుడు బట్లపెనుమర్తిరాజేశ్వరశర్మ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం మీర్ ఉస్మాన్‌అలీఖాన్ సంస్థానానికి రాజు అయిన తరువాత తెలంగాణాలోని అనేక దేవాలయాలను నేలమట్టంచేయడం, అపవిత్రం చేయడం చేసారన్నారు. నిజాంకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో మధిర ప్రాంతానికి ప్రత్యేకత ఉన్నదన్నారు. ఈప్రాంతానికి చెందిన సర్దార్‌జమలాపురం కేశవరావు ఉద్యమబాటలో ఖాసీంరజ్వీ సైన్యాలను మట్టుపెట్టిందన్నారు. శివరాజుశ్రీనివాసరావు, గడ్డమణుగుభద్రం, రామ్మూర్తి, సుమంత్ తదితరులున్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు





**బోనకల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా విశ్వబ్రహ్మణ సంఘం జిల్లా నాయకులు రావుట్ల సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని సెప్టెంబర్ 17న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించిందన్నారు. బోనకల్ మండల విశ్వ బ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధనకు ఉద్యమించాలన్నారు. విశ్వ బ్రాహ్మణులంగా బ్రహ్మం గారిని పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రావుట్ల కోటాచారి, పతంగి శ్రీనివాసచారి, రావుట్ల వెంకటాచారి, చిట్టినోజు సతీష్, చిట్టోజు కృష్ణమాచారి, వెలితి రామాచారి, తాటికొండ కోటేశ్వర చారి, రావుట్ల శివకీష్ణ, రావుట్ల హరికృష్ణ, పంతంగి భద్రాచారి, సూరోజు పుల్లాచారి, సాతెల్లి నాగేశ్వరరావుచారి, తాటికొండ వెంకటాచారి, చిట్యాల రాంబాబు, నంచర్ల నర్సింహాచారి, తాటికొండ పుల్లాచారి, రామడుగు సైదాచారి, పంతంగి సురేష్, వజ్రాల రామకృష్ణ చారి, మేడిద మన్మధ చారి, మేడిద శ్రీనివాసచారి, రావుట్ల నితిన్, రావుట్ల బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాలు



**బోనకల్, సెప్టెంబర్, ప్రభాతవార్త 17**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) మార్గదర్శనంలో నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బోనకల్ మండల కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఉత్సవ సమితి సభ్యులు ఫణిబట్ల రాజేశ్వర శాస్త్రి, వైస్ ఎంపిపి గుగులోత్ రమేష్‌లు మాట్లాడారు. నాటి నైజాం దురాగతాలను నేటి తరానికి తెలియజేప్పడం కోసం ఆర్ఎస్ఎస్ మార్గనిర్దేశనంలో నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ ఉత్సవ సమితి పేరుతో ఏడాది పాటు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బోనకల్ ఉపసర్పంచ్ యార్లగడ్డ రాఘవ, కర్లపాటి సురేష్, గుగులోత్ నాగేశ్వరరావు, గంగుల నాగయ్య, గంగుల పిచ్చేశ్వరరావు, సగ్గుల బ్రహ్మం, తాళ్లూరి సురేస్, ఏనుగు సుమన్, బంధం నాగేశ్వరరావు, గడ్డం జనార్ధన్ రెడ్డి, బోయినపల్లి చంద్రశేకర్, ఇటుకల సైదేశ్వరరావు, మోర్ల వంశీ, ఆత్మకూరి నాగేశ్వరరావు, యార్లగడ్డ రాము, మంద శివ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల దగ్గర డీజేలు పెట్టొద్దు



**చింతకాని, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైరా సర్కిల్ ఇన్సిపెక్టర్ ఎన్ సాగర్ ఆదివారం పేర్కొన్నారు. మండలంలోని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సీఐ సాగర్ మాట్లాడుతూ.... దేవుని పేరుతో గ్రామాల్లో అల్లర్లు, ఆరాచకాలు సృష్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. 9లేదా 11రోజులు నిర్వహించుకునే గణేష నవరాత్రి ఉత్సవాలలో ఆ ఉత్సాహ కమిటీ దే పూర్తి బాద్యత తీసుకోవాలన్నారు. అంతే కాకుండా గ్రామంలో శాంతి భద్రతలకు విఘ్నాతం కలగకుండా చూసుకోవాలన్నారు. రోడ్డుకి అడ్డంగా వినాయక మండపాలు ఏర్పాటు చేయొద్దని తద్వారా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. విగ్రహాల దగ్గర మైక్ పరిమిషన్ తీసుకోవాలని, స్థాయికి మించి సౌండ్ పొల్యూషన్‌కి పాల్పడకుండా చూడాలన్నారు. విగ్రహం దగ్గర భక్తి పాటలు మాత్రమే పెట్టాలని ఎటువంటి రాజకీయాలకు సంబంధించిన పాటలు పెట్టొద్దు అన్నారు. వినాయక నిమగ్నం చేసే క్రమంలో ఉత్సాహక నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్సిపెక్టర్ ఏ రాజేందర్, పోలీస్ సిబ్బంది లక్ష్మణ్, శ్రీను, కిషోర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




## విజయభేరి'సభకు భారీగా తరలిన శ్రేణులు



**మధిర,సెప్టెంబర్17ప్రభాతవార్త**

హైదరాబాద్ శివారు తుక్కుగూడలో ఆదివారం సిడబ్ల్యూసి సమావేశాల అనంతరం నిర్వహించిన విజయభేరిబహిరంగసభకు మధిర నియోజకవర్గం నుండి పెద్దఎత్తున పార్టీశ్రేణులు తరలివెళ్ళారు. మండలాల వారిగా 2నుండి 3వేల మందిని ఈసభకు తరలించేవిధంగా సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క నేతృత్వంలో స్థానిక పార్టీ నాయకత్వం కసరత్తు చేసింది. ఈమేరకు మండల కేంద్రాలతో పాటు గ్రామగ్రామాల నుండి బస్‌లు, ప్రయివేటుబస్‌లు, ప్రయివేటు వాహనాలలో నాయకులు, అనుబంధసంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఈసభను విజయవంతం చేసేందుకు తరలివెళ్ళారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్‌తో పాటు ముఖ్యనాయకులు సభకు తరలివెళ్ళే వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి

## -డిజెసౌండ్స్ ఏర్పాటుకు అనుమతిలేదు



**మధిర,సెప్టెంబర్17ప్రభాతవార్త**

వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతవాతావరణంలో నిర్వహించుకునేలా కమిటి సభ్యులు చర్యలు చేపట్టాలని మధిర పట్టణ ఎస్ఐ రాజేష్ కోరారు. ఆదివారం మధిరటౌన్ పిఎస్ పరిధిలోని వినాయకక మండపాల కమిటి సభ్యులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మండపాల వద్ద భక్తి సంబందించిన కార్యకలాపాలు మాత్రమే కొనసాగాలని, ప్రజలకు ఇబ్బందులు కలుగచేసే విధంగా పెద్దసౌండ్‌లతో మైక్‌లను, డిజెలను ఏర్పాటుచేయరాదన్నారు. అన్ని అనుమతులతో పాటు ప్రత్యేకంగా రాత్రివేళల్లో మండపాల వద్ద ఎవరైనా తప్పనిసరిగా ఉండాలని, నిమజ్జనానికి సంబందించి ముందస్తు సమాచారాన్ని పోలీస్‌శాఖకు అందచేయాలని కోరారు. నిబంధనలను అనుసరిస్తూ ఈనవరాత్రి వేడుకలను కొనసాగించాలని ఆయన కోరారు.

## ముచ్చర్ల సర్పంచ్ ఆధ్వర్యంలో శ్రమదానం



**కామేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామపంచాయితీలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం సర్పంచ్ జాటోత్ జాయి లూసీ ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా పరిశుభ్రతపై గ్రామపురవీధుల్లో అవగాహన, ర్యాలీ, ప్రతిజ్ఞ, మానవహారం కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి. రవికుమార్, యువకులు, మహిళలు, విద్యార్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## టిడిపి జాతీయ జెండావిష్కరణ

*చంద్రుగొండ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*



తెలంగాణ విమోచన దినంగా మండల టిడిపి ఆధ్వర్యంలో జాతీయ జెండాను మండలాధ్యక్షులు వారధి సత్యనారాయణ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమర వీరుల త్యాగ ఫలితంగా లక్షల ఎకరాల భూమి పేదల చేతుల్లోకి వచ్చిందన్నారు. ఈ పోరాటం స్పూర్తిగా తీసుకుని హక్కుల కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొదుమూరు సత్యనారాయణ, నాయకులు డి.మల్లేష్, నన్నాక ప్రసాద్, నన్నాక లక్ష్మి నారాయణ, జనసేన మండల నాయకులు పజిల్‌వర్క్బ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ పునర్విముక్తి ప్రతిజ్ఞ దివస్

*ఇల్లందు రూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

ఇల్లందు మండలంలోని సుభాస్ నగర్ గ్రామ పంచాయతీలోని బిఎస్పి పార్టీ కార్యాలయంలో తెలంగాణ పునర్విముక్తి ప్రతిజ్ఞ దివాస్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్పి ఇల్లందు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బాదావత్ ప్రతాప్ మాట్లాడారు. సెప్టెంబర్ 17ను విమోచన, విలీన, విద్రోహ, మరియు సమైక్యతా దినం అని ప్రకటించి ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తూ స్వార్థ రాజకీయాలు చేస్తున్నారన్నారు. బహుజన వర్గాలకు చెందిన పేదలు ఎవరూ కూడా ఆదిఫత్య పార్టీల కుట్రలకు బలి కావద్దని అన్నారు. 1948 నంచి 2014 వరకు తెలంగాణ ప్రాంతం దొరల ఆదిపత్యానికి,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిందన్నది చరిత్ర చెపుతున్న సత్యమన్నారు. కాని నేటికి బహుజన వర్గాలకు న్యాయం జరగలేదన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా అమరువీరుల స్వప్నాలు నెరవేరలేదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు తచ్చోడి సత్యనారాయణ దొర, జిల్లా నాయకులు పప్పుల గోపినాథ్, జిల్లా కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాసరావు, రమేష్, నరేష్, లోకేష్, బిఎస్పి నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

*ఇల్లందు రూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

మండలంలోని ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీలో గల చెన్నంగల గడ్డ ఆశ్రమ పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత అవగాహనలో భాగంగా కొత్తగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి రాజీవ్ కుమార్ పర్యవేక్షణలో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దీనికి తగినట్టుగా ప్రతి ఒక్కరూ తమవంతుగా శ్రమదానంలో స్వచ్ఛందంగా పాల్గొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒడ్డుగూడెం పంచాయతీ కార్యదర్శి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

*చుంచుపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*



చుంచుపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని మట్టి వినాయక ప్రతిమలను ఆదివారం ఉచితంగా పంపిణీ చేశారు. మండలంలోని విద్యానగర్ పంచాయతీ పరిధిలో గల ఖమ్మం కొత్తగూడెం ప్రధాన రహదారిపై ఆర్యవైశ్య పెద్దలు విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. గత మూడు సంవత్సరాలుగా మట్టి విగ్రహాలను తమ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు కేతేపల్లి రాజు, దాచేపల్లి హరి, దాచేపల్లి పిచ్చయ్య, వెచ్చ ఆశోక్, సకిలం సురేష్, నాగబండి రాంబాబు, వాసాసాయి, కొండూరు సాయి, తమ్మిశెట్టి రమేష్, దాచేపల్లి వేదజ్ఞ పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవా

*చుంచుపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*



ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం కూడా పలు గ్రామ పంచాయతీల్లో శ్రమదానాలు, ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, ఇంటింటి చెత్త సేకరణ, రోడ్డు ఊడ్చుట, కాలువల పూడికతీత పనులు చేశారు. ప్రత్యేకాధికారిణి మెరుగు విద్యాలత రామంజనేయ కాలనీ, విద్యానగర్ కాలనీ, బాబు క్యాంపు, చుంచుపల్లి తండాల్లో పర్యటించి పనులు పరిశీలించారు. వీరి వెంట ఎంపిడిఓ మందమంగమ్మ, ఎంపిఓ గుంటి సత్యఆనరా, సర్పంచులు మాలోతు ధనలక్ష్మి, సరిత జ్ఞానమూర్తి, విద్యానరగ్ పంచాయతీయ కో ఆప్షన్ సభ్యులు, వాసిరెడ్డి మురళీ, పంచాయతీ కార్యదర్శులు కె.సత్యనారాయణ, ఆజ్మీరఆ ఇంది, బొంతు బాబురావు, కె.వెంకటేశ్వరరావు, పంచాయతీ బిల్ కలెక్టర్లు, గుమ్మస్తాలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ మహోత్సవం

*అశ్వాపురం, సెప్టెంబర్17, ప్రభాతవార్త.*



విశ్వకర్మ మహోత్సవాన్ని ఆదివారం మండలకేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మండల విశ్వబ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామికి అబిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి పతాకావిష్కరణ చేశారు. పూజాకార య్రక్రమాల అనంతరం ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మండల విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అధ్యక్షుడు బ్రహ్మశ్రీ సున్నం కృష్ణచైతన్య చార్యులు, పురోహితులు దాసోజు వసంతాచారి, ఐలాపురం శంకరాచార్యులు, రాగి అరుణాచారి, బెజ్జంకి రవి, రామకృష్ణ, కృష్ణమాచారి, కన్నెగంటి లక్ష్మణాచారి, వీరభద్రాచారి, ప్రసాద్, రాగి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం తరలిస్తున్న వాహనం పట్టివేత

*చంద్రుగొండ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*




చంద్రుగొండ బస్టాండ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు పిడిఎస్ బియ్యం తరలిస్తూ పట్టుబడ్డారు. ఎస్ఐ మాచినేని రవి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా బొలోర్ వాహనంలో టిఎస్ 20, టిఏ 2300 అనే వాహనంలో ఇద్దరు వ్యక్తులు కొత్తగూడెం వైపు నుంచి తిరువూరుకి అక్రమంగా బియ్యం తరలిస్తూన్నారు. డ్రైవర్‌ని విచారించగా తనపేరు పెద్దబోయిన సాయి, హేమచంద్రాపురం గ్రామమని, అదే గ్రామానికి చెందిన తన ఓనర్ తెల్ల నారాయణ అనే వ్యక్తులు బియ్యం రవాణా చేస్తున్నట్లు తెలిపారు. ఈ వాహనం. సుమారు 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీన పర్చుకుని తదుపరి చర్యలు నిమిత్తం సివిల్ సప్లై డిటికి తెలియజేసినట్టు తెలిపారు.

## స్వచ్ఛ తెలంగాణగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

*పాల్వంచ, సెప్టెంబర్17, ప్రభాత వార్త*



రాష్ట్రాన్ని స్వచ్ఛ తెలంగాణగా తీర్చి దిద్దమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన సాగిస్తున్నారని డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇండియన్ స్వచ్ఛ లీగ్ అనే నినాదంతో స్వచ్ఛ భారత్, స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ఆదివారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని రాతిచెరువు కట్ట మీద ప్రజలు చెత్తను శుభ్రం చేసి మొక్కలు నాటారు. పాల్వంచ పట్టణానికి పరిశుభ్ర పాల్వంచ టీం పేరుతో టీం లీడర్‌గా కొత్వాల శ్రీనివాసరావును , బ్రాండ్ అంబాసిడర్‌గా సింధు తపస్వీని నియమించారు. ఈ సందర్భంగా ప్రజలచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల మాట్లాడుతూ కెసిఆర్ ఆదేశాల మేరకు తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీల్లో ఒకే రోజు స్వచ్ఛభారత్ చేపట్టామన్నారు. పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ నేతృత్వంలో తెలంగాణ పరిశుభ్రంగా ఉంచుకోవడం సామాజిక బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.స్వామి, డిఇ మురళీ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ లక్ష్మణరావు, బ్రాండ్ అంబాసిడర్ సింధు తపస్వి, పర్యావరణ ఇంజనీర్ ఎండి.పరీద్, కందుకూరి రాము, మున్సిపల్, శానిటరి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సివిల్ కాంట్రాక్ట్ మాన్యువల్ 2023 ఆవిష్కరణ

*కొత్తగూడెం, సెప్టెంబర్17, ప్రభాతవార్త*



సింగరేణి ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్సు హాలలో సివిల్ కాంట్రాక్ట్ మాన్యువల్ 2023 బుక్‌ను సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్, ఎస్‌వి.కె. శ్రీనివాస్, ప్లానింగ్‌అండ్ ప్రాజెక్టు డైరెక్టర్ జి.వెంకటేశ్వర రెడ్డి, పర్సనల్ అండ్ ఫైనాన్సు డైరెక్టర్ ఎన్.బలరామ్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలు పైగా మనుగడలో ఉన్న సివిల్ కాంట్రాక్ట్ మాన్యువల్‌ను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా విధివిధానలు మెరుగు పరిచి పారదర్శకతను పెంచుకుంటూ రూపొందించామని తెలిపారు. పనులు ప్రణాళికా బద్ధంగా జరిగేలా కాంట్రాక్ట్ అడ్మినిస్టేషన్ , మేనేజ్‌మెంట్ అంశాలను క్రోడికరించి మాన్యువల్ రూపొందించినట్లు తెలిపారు. ఈ మాన్యువల్‌లో సింగరేణి సంస్థలో సివిల్ ఇంజనీరింగ్ పనుల నిర్వహణ కోసం ప్రతిపాదనలు, ఆమోదం, నిబంధనలు సమర్ధవంతంగా నిర్వర్తించే ప్రక్రియలును, టెండర్లను పిలవడానికి, సివిల్ పనులు చేయడానికి మార్గదర్శకాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా డైరెక్టర్లతో పాటు వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, సివిల్ డిపార్టుమెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక చవితి శాంతియుతంగా జరుపుకోవాలి

*పాల్వంచ రూరల్, సెప్టెంబర్17, ప్రభాతవార్త*

వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని పాల్వంచ రూరల్ మండల దంతెలబోర సర్పంచ్ గద్దల రమేష్ అన్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ గ్రామ పంచాయతీలో ఏర్పాటుచేసుకున్న వినాయక ఉత్సవాలకు రూ.ఐదువేలను ఆయన గ్రామ కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పూర్ణచందర్‌రావు, రాము, భాస్కర్, ప్రశాంత్, సాయికిరణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసిన బైరెడ్డి



పాల్వంచ ప్రభాతవార్త: పాల్వంచ మండలంలో ప్రసిద్ధిగాంచిన పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా నరేంద్ర మోడీ గోత్రనామాల పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పెద్దమ్మ తల్లి దేవాలయ పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి యాచకులకు బీజేపీ ఐ కార్ బోర్డ్ నెంబర్ బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రానున్న చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఏడు దశాబ్దాలలో చెదని అభివృద్ధిని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన గ్రామ స్థాయి నుంచి దేశ రాజధాని వరకు అణువణువునా అభివృద్ధి చేసిన ఘనత మోడీకి దక్కుతుందని అన్నారు. భారత దేశాన్ని ప్రపంచంలోనే ఒక విశ్వ గురువుగా నిలబెట్టడం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ దేశ ప్రజల ఆశీస్సులతోటి ఆయురారోగ్యాలతోటి ఉండి భవిష్యత్తులో ఇంకా ఈ భారతదేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకొని వెళ్లాలని ఆయన చేస్తున్నటువంటి కృషికి ప్రజలతోపాటు ఆ దైవ అనుగ్రహం కూడా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సీతారాం నాయక్, జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు, రాఊష కార్యదర్శి భూక్య రవి నాయక్, లక్ష్మీదేవి పల్లి మండల ప్రధాన కార్యదర్శి మాలోత్ గాంధీ, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంధం నాగేంద్ర ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలి

## ఎమ్మెల్యే వనమా



చుంచుపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని కొత్తగూడెం ఎంఎల్ఎ వనమా వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. భద్రాద్రి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వరంయంలో రుద్రంపూర్, ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న జిల్లా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌ ఎమ్మెల్యే వనమా ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా న లుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను అభినందించారు. రానున్న జాతీయ పోటీల్లో పతకాలు పొంది జిల్లా పేరును జాతీయ స్థాయిలో నిలపాలన్నారు జిల్లాలో 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్‌ను నిర్మించడానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి జనరల్ మేనేజర్ పర్సనల్ కిరణ్‌బాబు, సింగరేణి కాలరీస్ కంపెనీ వారు జిల్లా అథ్లెటిక్స్ పోటీల విజేతలకు మెడల్స్, బహుమతులు బహూకరించారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.మహీధర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి సుమారు 300 మంది అథ్లెట్లు పాల్గొన్నారని, వీరిలో ప్రతిభ చూపిన వారిని ఈనెల 30న కరీంనగర్‌లో జరిగే రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు పంపుతామని తెలిపారు. ఈ పోటీలకు కోచ్‌లు సనంద కోరి, పి.నాగేందర్, డి.మల్లికార్జునరావు, జన్ను, గిరిప్రసాద్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ ప్రసాద్ పాల్గొన్నారు. సీనియర్ మారథాన్ అథెట్లు రాంబాబు, లిక్కి చంద్రశేఖర్, ఠాకూర్ శ్యామ్ సింగ్‌లను ఎమ్మెల్యే వనమా సన్మానించారు.

# జేవీఆర్ఓసిలో దళిత కార్మికులకు తీవ్ర అవమానం

## -ఫిర్యాదు చేసిన పట్టించుకోని పై అధికారులు
## -ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద పరిగణించాల్సిన విషయంలోనూ అధికారుల తీవ్ర నిర్లక్ష్యం

కొత్తగూడెం ప్రభాతవార్త: జేవీఆర్ఓసీలో ఏ రిలేలో పనిచేస్తున్న ఈ.పీ ఆపరేటర్ల పట్ల గత కొంతకాలంగా గౌతమ్ రాజేష్ రెడ్డి సీనియర్ అండర్ మేనేజర్ తీవ్ర నిరంకుశత్వంతో కార్మికుల పట్ల వివక్ష చూపుతున్నారు. సీనియర్ ఈ.పీ ఆపరేటర్లను అవమానిస్తూ షావల్స్, లోడర్స్‌లను అర్హత లేని వాళ్ళతో నడిపిస్తూ ఓటీలు వాళ్లకే అధికంగా కల్పిస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన కార్మికుల పట్ల ఆగ్రహంతో నన్నే ప్రశ్నిస్తారా అని అహంకారంతో దళితులైన అయిత రవి, దోమ రమేష్‌ను ఏ రిలే నుండి మారుస్తూ లేటర్ ఇచ్చారు. మాకన్నా జూనియర్స్ ఉన్నారు. డిప్యూటేషన్‌పై వచ్చిన వాళ్లు ఉన్నారు. ఒకవేళ మ్యాన్ పవర్ ఎక్కువైతే కంపెనీ రూల్ ప్రకారం డిప్యూటేషన్‌పై వచ్చిన వాళ్లను మార్చాలి, అంతేకానీ మమ్ములను ఎందుకు మార్చారు అని అడిగితే, నేను ఇలానే చేస్తాను మీ దిక్కున వాళ్ల దగ్గర చెప్పుకోమని చెప్పారు. మేనేజర్‌తో చెప్పుకున్న సమస్య పరిష్కరించలేదు. దానితో ఆ ఇద్దరు కార్మికులు పి.మాధవ నాయక్ బీఎంఎస్ నాయకులను సంప్రదించారు. ఈ విషయాన్ని జీఎం దృష్టికి, ప్రాజెక్ట్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ సానుకూలంగా4 స్పందించి ఏ రిలే నుండి ట్రాన్స్ఫర్ చేసిన ఆర్డరు రద్దు చేసి అదే రిలేలో పనిచేసే విధంగా ఆదేశాలు జారీ చేశారు. దీంతో తీవ్ర కోపోద్రిక్తుడైన అండర్ మేనేజర్ ఏ రిలేలో పూర్తిగా ఓటీలు బంద్ చేసి, డిప్యూటేషన్ వాళ్లను తీయకుండా ఇద్దరు జూనియర్స్ వారికి ప్రియమైన వాళ్లను ఏరిలే నుండి ట్రాన్స్ఫర్ ఆర్డర్ ఇచ్చారు. ఇంతవరకు బాగానే ఉంది. మరుసటి రోజు ఏ రిలే నుండి ట్రాన్స్ఫర్ చేసిన వెంటనే వాళ్ళు ఆర్డర్ తీసుకుని వెళ్లిపోయారు. కానీ ఇంతకుముందు ఏ రిలే నుండి ట్రాన్స్ఫర్ చేసిన వాళ్ళు వీళ్ళ కాళ్ళు వాళ్ల కాళ్లు పట్టుకొని ట్రాన్స్ఫర్‌ని ఆపుకున్నారని అందరి సమక్షంలో అవహేళనగా మాట్లాడుతూ.. వాళ్ళతో చప్పట్లు కొట్టించారు. ఆ ఇద్దరు దళిత ఉద్యోగస్తులు తీవ్ర మనస్తాపానికి గురై ఈనెల 13న ప్రాజెక్ట్ ఆఫీసర్‌ని రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన వారు దళిత ఉద్యోగులను సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. కానీ అండర్ మేనేజర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కార్మికుల అందరి సమక్షంలో దూషించడం పట్ల తీవ్ర అవమాన భారంతో, మనోవేదనకు గురి అవుతున్నారు. ఆ విషయంపై పి.మాధవ నాయక్ బిఎంఎస్ నాయకులు తీవ్రంగా స్పందిస్తూ డైరెక్టర్ పా దృష్టికి తీసుకెళ్తామని, అప్పటికీ ఈ సమస్య పరిష్కారం కాకపోతే జాతీయ ఎస్సీ కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామని కార్మికులకు న్యాయం చేస్తామని భరోసాని, మనోధైర్యాన్ని ఇచ్చారు. కావున ఇప్పటికైనా కొత్తగూడెం ఏరియా జెవిఆర్ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్, ఏరియా జనరల్ మేనేజర్ అట్టి అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు, ఎస్సీ, ఎస్టీ సంఘాలు కోరుతున్నాయి.




## వినాయక చవితి శుభాకాంక్షలు

### -జిల్లా ఎస్పీ డా.వినీత్ జీ

కొత్తగూడెంక్రైం, ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను జిల్లా ప్రజలు భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి విఘ్నాలు కలగకుండా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు అందరూ మట్టితో తయారుచేసిన ప్రతిమలను వినియోగించాలని తెలిపారు.

## ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా చీరలు పంపిణీ

కొత్తగూడెంటౌన్, ప్రభాతవార్త : ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడి పుట్టినరోజు సందర్భంగా ఆర్ సి హెచ్ పి నందు ఉపాధ్యక్షుడు మొగిలి పాక రవి బిఎంఎస్ ఆధ్వర్యంలో మహిళా కార్మికులకు చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొగిలిపాక నర్సింగరావు, ఆనందరావు, సింగర్ శ్రీనివాస్, కొలువురు శ్రీనివాస్, నరనయ్య కొత్తూరు శ్రీనివాస్, దాసరి శ్రీను, అబిద్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

### -జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా

కొత్తగూడెం, ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రయాంక అల జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాలతో దిగ్విజయంగా జరుపుకోవాలని సూచించారు. ప్రజలు ఎలాంటి విఘ్నాలు లేకుండా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మనజిల్లా అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## పాల్వంచ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత గణేష్ మట్టి విగ్రహాల పంపిణీ

### -ముఖ్యఅతిథిగా పాల్గొన్న కె.వి.రంగా కిరణ్

పాల్వంచ ప్రభాతవార్త: పాల్వంచ గణేష్ ఉత్సవ కమిటీ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆర్కే చారిటబుల్ సర్వీస్ సొసైటీ సౌజన్యంతో గణేష్ మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్కే చారిటబుల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవి రంగా కిరణ్ హాజరై, ఉచిత మట్టి విగ్రహాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మట్టి విగ్రహాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ వాటిని ప్రజలు ఉచితంగా అందించాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చింతలచెరువు శ్రీనివాసరావు, కార్యదర్శి టీ.రాములు నాయక్, ఉపాధ్యక్షులు గడదేసి వెంకటేశ్వర్లు, ఓబీసీ బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్, ఆహ్వాన కమిటీ కన్వీనర్ అలువాల సందీప్ కుమార్, గంగపురి దుర్గాప్రసాద్, కటికల రంజిత్‌కుమార్, బొమ్మగాని క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## లచ్చిగూడెం గ్రామంలో బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

### -గ్రామంలో డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలి ..సీపీయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
మండలపరిధిలోని లచ్చిగూడెం గ్రామంలో ఉన్న బీటీ రహదారి శిథిలావస్థకు చేరి గుంతలమయంగా మారిందని సంబంధిత అధికారులు ఆ బీటీరోడ్డుకు మరమ్మత్తులు చేపించాలని సీపీయం పార్టీ గ్రామశాఖ కార్యదర్శి పెనుబల్లి ప్రసాద్ అధికారులను డిమాండ్ చేశారు. ఆదివారం సీపీయం పార్టీ కార్యకర్తలతో కలిసి గుంతల మయం అయిన బీటీ రోడ్లను సందర్శించి గత ఏడు సంవత్సరాల క్రితం నిర్మించిన రహదారి గుంతల మయంగా మారిందని, గత 5 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా కొనసాగుతున్న భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య లచ్చిగూడెం గ్రామాన్ని సందర్శించడానికి రాలేదని ఆయన దుయ్యబట్టారు. రహదారి గుంతలమయంగా ఏర్పడడంతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, గ్రామంలో డ్రైనేజీని నిర్మించాలని విద్యుత్, సమస్యను పరిష్కరించాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ నాయకులు నిమ్మల మధు, ఎంపీటీసీ పెనుబల్లి సీతమ్మ, శీలంరమేష్, అవకా చిన్నయ్య, అర్జున్, శంకర్, అవకా నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ప్రజలు వినాయకచవితి జరుపుకోవాలి

### - ప్రభుత్వవిప్ రేగా కాంతారావు



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్17 :
ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో వినాయకచవితి పండుగను జరుపుకోవాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకొని పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలన్నారు. జిల్లా ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఆనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకోవాలని, ఆ వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికీ శుభం కలగాలని కోరారు. నిమజ్జన సమయంలో యువత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావుఇవ్వకుండా కలిసిమెలిసి సోదరభావంతో నిర్వహించుకోవాలన్నారు. ప్రతిగ్రామంలో చెరువుల వద్ద ప్రజలు నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు.

## ఎస్పీ కార్యాలయంలో ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్పీ డా.వినిత్.జి



కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 17, ప్రభాతవార్త
తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఆదివారం జిల్లా ఎస్పి డా.వినిత్.జి జాతీయ జెండావిష్కరించారు. ఈసందర్భంగా ఆయన అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నిజాం పాలన నుంచి తెలంగాణ విముక్తి కోసం పాటుపడిన వీరుల ప్రాణ త్యాగాల ఫలితమే భారత దేశంలో తెలంగాణ కూడా అంతర్భాగమైందన్నారు. ఈ రోజున మన మంతా అభివృద్ధి బాటలో కొనసాగుతున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, డిసిఆర్బీ డిఎస్‌పి మల్లయ్యస్వామి, ఎఒ జయరాజు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గోల్డ్ మెడల్ సాధించిన యడారి రేవంత్

భద్రాచలం ప్రభాతవార్త:
జాతీయ సాంకేతిక విద్యాసంస్థ(నిట్) వరంగల్ నందు ఈనెల 16వ తేదీన 21వ స్నాతకోత్సవం జరిగింది. భద్రాచలంకు చెందిన యడారి వెంకటరమణ, వెంకట నరసమ్మల కుమారుడు యడారి రేవంత్ బి.టెక్(సివిల్ ఇంజనీరింగ్) నందు 9.43 సిపిజి సాధించి మొదటి ర్యాంకు సాధించాడు. నిట్ వరంగల్ రేవంత్‌కు గోల్డ్ మెడల్ బహూకరించారు. తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

చర్ల, ప్రభాతవార్త :
చర్ల మండలంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కో.కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్ మాట్లాడుతూ .. నిజాం నవాబుల నుండి స్వేచ్ఛా స్వాతంత్ర్యంను తెలంగాణ సాధించిన రోజని, సర్దార్ వల్లభాయి పటేల్‌కు సెప్టెంబర్ 17న లొంగిపోయి హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేయడంతో తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. నిజాంకు వ్యతిరేకంగా ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ 17 సెప్టెంబర్‌ను నిర్వహించుకున్నప్పుడే అమరవీరులకు నిజమైన శ్రద్ధాంజలి తెలిపినట్లని అన్నారు. అనంతరం ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సంతపురి సురేష్, మండల అధ్యక్షులు నక్కా కన్నారావు, ఉపాధ్యక్షులు ముత్తారం రత్తయ్య, ప్రధాన కార్యదర్శులు పుగాకు పూర్ణచందు, ఆలెం సమ్మయ్య, యెడవల్లి శేషగిరిరావు, సీనియర్ నాయకులు సాధం లోకనాథం, పగడాల శ్రీధర్, యువమోర్చా నాయకులు రాచకొండ అనిల్‌కుమార్, బోడిక సోమరాజు, ముత్యాల తాతాజీ, కారం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెంలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో జి.ముత్యాలరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుండి 23 వరకు స్వచ్ఛత హీ సేవా 2023లో భాగంగా ఈ నెల 17వ తేదీన ప్రతి గ్రామపంచాయతీలో శ్రమదానం, 18న పర్యావరణ హితమైన పండుగలపై యువత, మహిళా సంఘాలచే సమావేశాలు, చర్చలు, 19న తడి, పొడి చెత్తపై అవగాహన 20న స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన 21న స్వయం సహాయక మహిళా వీవోలచే ప్రత్యేక సమావేశాలు, 22న డ్రైడే కార్యక్రమాలు నిర్వహణ, 23న ప్రభుత్వ సంస్థలలో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనగర్ కాలనీ గ్రామంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలపై సిబ్బందికి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రగళ్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జుంజురి లక్ష్మి, పలువురు వార్డుమెంబర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి విద్యా కుసుమాలు

### -మెడిసిన్‌లో ప్రవేశం పొందిన అక్కచెల్లెళ్లు
### -తమ పిల్లల్ని డాక్టర్లు చేయాలనే కల నెరవేర్చుకున్న తల్లిదండ్రులు







దుమ్ముగూడెం, ప్రభాతవార్త:
దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గ్రామమైన ఎం.కాశీనగరం గ్రామానికి చెందిన అక్కచెల్లెళ్లు మెడిసిన్‌లో ప్రవేశం పొంది డాక్టర్ కోర్సును అభ్యసించేందుకు అర్హత సాధించడంతో ఆ గ్రామంలో ఆనందాలు వెల్లువిరిసాయి. మండల పరిధిలోని ఎం.కాశీనగరం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు బందెల సాగర్, వసంత దంపతులకు ఇద్దరు ఆడసంతానం. అందులో జ్యోతిర్మాయి గత మూడు సంవత్సరాల క్రితం మెడిసిన్ ప్రవేశపరీక్షల్లో అర్హత సాధించి ఎంబీబీఎస్ నాలువగ సంవత్సరం చదువుతుంది. కాగా రెండవ కూతురు దివ్యతేజస్విని ఇటీవల నీట్ పరీక్షల్లో అర్హత సాధించి కరీంనగర్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఫ్రీ సీటును సంపాదించింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ కుటుంబంలో ఇద్దరు డాక్టర్లు విద్యనభ్యసించడంతో గ్రామస్తుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తండ్రి స్వయాన ఆర్ఎంపీ డాక్టర్ అవ్వడంతో తమ పిల్లల్ని డాక్టర్లు చేయాలనే సంకల్పంతో కష్టపడి చదివించాడు. తన పెద్ద కూతురు జ్యోతిర్మాయి విజయవాడ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో గత మూడు సంవత్సరాల క్రితం సీటును సాధించి ఎంబీబీఎస్ నాలుగవ సంవత్సరం చదువుతుంది. రెండవ కూతురును కూడా డాక్టర్‌ను చేయాలనే సంకల్పంతో తమ పిల్లల్ని క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి విద్యపై మక్కువను పెంచుకునేలా సహకరించి రెండవ కూతురు దివ్యతేజస్విని ఇటీవల నీట్ పరీక్షల్లో అర్హత సాధించడంతో కరీంనగర్‌లోని మెడికల్ కాలేజీలో ఫ్రీ సీటు లభించింది. ఒక మారుమూల గ్రామంలోని నిరుపేద కుటుంబంలో జన్మించిన అక్కచెల్లెళ్లు ఇద్దరూ వైద్యవిద్యను అభ్యసించడంతో ఆ గ్రామంలోని ఇద్దరు డాక్టర్ కోర్సును చదవడంతో స్నేహితులు, బంధువులు ఆ కుటుంబాన్ని అభినందిస్తున్నారు. వీరిద్దరూ అనేకమందికి ఆదర్శంగా నిలుస్తారని, జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెంది డాక్టరేట్ పొందిన గద్దం ఆదామ్, ఆ విద్యార్థుల బంధువులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## కాంగ్రెస్ పార్టీ విజయభేరీ సభకు తరలిన ఖమ్మం కార్యకర్తలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
హైదరాబాద్‌లో తుక్కుగూడ రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరీ సభకు ఖమ్మం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు వేలాదిగా తరలివెళ్లారు. భారీ కారులలో, బస్సులలో టెంపో ట్రావెలర్‌లలో మహమ్మద్ జావీద్ నేతృత్వంలో ఖమ్మం నియోజకవర్గంలో వైరా రోడ్, ఈనాడు ఆఫీస్ వద్ద నుండి కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు. జై రాహుల్ గాంధీ, జై బట్టి, జై జావద్, జై సోనియా, జై తెలంగాణ, జై కాంగ్రెస్ నినాదాలు చేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్ జెండా ఊపి కారుల ర్యాలీని ప్రారంభించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచనదినం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచనదినం సందర్భంగా ద్వారకా నగర్‌లోని గట్టై సెంటర్‌లో ఖమ్మం జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి వెంకటనారాయణ యాదవ్ తన సహచార నాయకులతో కలిసి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి సురేష్, వడ్లమూడి రమేష్, వడ్లమూడి అశోక్, బొడ్డు హరిగోపాల్, మన్నే కోటేశ్వరరావు, దోబ్బల శ్రీధర్, అన్నం రామారావు, చెన్నూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పువ్వాడ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జాతీయ సమైక్యత దినం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా ఆదివారం ఉదయం ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలోని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంప్ కార్యాలయం నందు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, చైర్మన్ భారతి, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, సుడా డైరెక్టర్ కొల్లు పద్మ, నగర పార్టీ ప్రచార కార్యదర్శి షకిన, మహిళ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు



పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**-జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**-పాల్గొన్న ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు**

కొత్తగూడెం, ప్రభాతవార్త :
భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం తెలంగాణ విమోదన దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు జాతీయ జెండా ఆవిష్కరించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ .. తెలంగాణకు నిజాం నవాబుల పీడ విరగడ అయిన తరవాత తెలంగాణ ప్రజల మనోభీష్టానికి వ్యతిరేకంగా తెలంగాణ – ఆంధ్రలను కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాతన తెలంగాణ ప్రజలలో తాము మోసపోయామని, దోపిడికి గురవుతున్నామనే ఆందోళన గూడు కట్టుకుందని, ఇరు ప్రాంతాల మధ్య భావ సమైఖ్యత చోటుచేసుకోలేదని, నాటి నుండి సఖ్యత ఏర్పడలేదని అన్నారు. అందువల్లనే ఏర్పాటైన దశాబ్ధ కాలంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం ఎగిసిపడిందని, సమస్యను పరిష్కరించాల్సిన ఆనాటి కేంద్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా సాచివేత దోరణిని అవలంభించిందని, తెలంగాణ ప్రజల న్యాయమైన ఆకాంక్షను పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యమశంఖారావం పూరించారని అన్నారు. అనేక పోరాటాల



అనంతరం 2014 జూన్ 2న తెలంగాణ స్వరాష్ట్రం స్వప్నం సాకారమైందన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లోను అగ్రగామి రాష్ట్రంలో పురోగమిస్తున్నదని చెప్పడానికి గర్వపడుతున్నానని, రాష్ట్రం ఏర్పడిననాడు ఉన్న చిమ్మ చీకట్లను చీల్చుకుంటూ పురోగమించి దేశానికి దారిచూపే టార్చ్‌బేరర్‌గా నిలిచిందని, విద్యుతత్, తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, ప్రజాసంక్షేమం, పారిశ్రామిక ఐటీ రంగాలలో ప్రగతిశీల, పారదర్శక విదానాల వల్ల రాష్ట్ర సంపద గణనీయంగా పెరిగిందని అన్నారు. సంపదను పెంచాలని .. పేదలకు పంచాలనే లక్ష్యంతో ప్రభుత్వ ంప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, మంత్రి పువ్వాడకు, పార్లమెంట్ సభ్యులకు, జడ్పీచైర్మన్‌కు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు, జిల్లా కలెక్టర్‌కు, ఎస్పీ, జిల్లా యంత్రాంగానికి పేరుపేరునా శుభాభివందనలు తెలియజేస్తున్నానని అన్నారు.






## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌లో జాతీయ పతాకాన్ని పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ ఆవిష్కరించారు. ముందుగా సీటి ఆర్మ్డ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన పోలీస్ కమీషనర్ ప్రజలకు, పోలీస్, హోంగార్డు అధికారులకు జాతీయ సమైక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన ఆమట్లాడుతూ.. జాతీయ సమైక్యతా దినోత్సవ స్ఫూర్తితో జాతి సమగ్రతను నిలబెట్టు



కుంటూ ప్రజల మధ్య ఐక్యతను చెదరనివ్వ కుండా కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు సుభాష్ చంద్రబోస్, ప్రసాద్ రావు, కుమారస్వామి, ఏసీపీలు హరికృష్ణ, గణేష్, ప్రసన్న కుమార్, సిఐలు, ఆర్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కు కోసం త్వరిత గతిన దరఖాస్తు చేసుకోండి

**-జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా**

కొత్తగూడెం, ప్రభాతవార్త :
ఆగష్టు 21వ తేదీన ప్రకటించిన ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం చిరునామ మారిన ఓటర్ల మార్పులు, చేర్పులతో పాటు 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు నూతన ఓటరుగా నమోదు, ఏదేని అభ్యంతరాలు కొరకు దరఖాస్తు చేయుటకు ఈనెల 19వ తేదీ చివరి తేదీ అని జిల్లా కలెక్టర్



డాక్టర్ ప్రయాంక అల తెలిపారు. చిరునామా మర్పు, నూతన ఓటరు నమోదుకు, మరణించిన ఓటర్ల తొలగింపుకు కుటుంబ సభ్యులకు ఫారం 7ద్వారా నోటీస్‌లు జారీ నిర్ణిత ఫారాలలో చేయాలని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన తుది ఓటరు జాబితా ప్రకటించడం జరుగుతుందని, ముసాయిదా ఓటరు జాబితాలో అభ్యంతరాలపై దరఖాస్తు చేయాలని చెప్పారు. 1.10.2023 నాటికీ 18సంవత్సరాలు నిండే యువతి, యువకులు నూతన ఓటరుగా నమోదు కావాలని చెప్పారు.

## ఘనంగా విశ్వకర్మ భగవానుని జయంతి మహోత్సవ వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం నగరంలో 58వ డివిజన్‌లో విశ్వకర్మ భగవానుని జయంతి మహోత్సవం అంగరంగ వైభవంగా చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయం తొమ్మది గంటలకు రాపర్తి నగర్ బోర్డు నుంచి రాపర్తి నగర్ బీసీ కాలనీ వరకు కోలాట బృందాలచే శోభాయాత్ర నిర్వహించారు. తదుపరి ఉదయం 11 గంటలకు విశ్వకర్మ ధ్వజం దగ్గర జ్యోతి ప్రజ్వలన పూజా కార్యక్రమం జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విశ్వకర్మ ఐక్యవేదిక కమిటీ 58వ డివిజన్ వారి



ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ 58వ డివిజన్ అధ్యక్షుడు కందుకూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సోమ నాగరాజ్, కోశాధికారి మడుపు శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులు శంకర్, సహాయ కార్యదర్శి వెంకటాచారి, గౌరవాధ్యక్షులు పాలు అడుగు నాగేశ్వరరావు, భవసరహాదారులు తనకంటి రామాచారి, రండి విశ్వనాధ చారి పాల్గొన్నారు.




# విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్17 :

పినపాక నియోజకవర్గంలోని కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం హైదరాబాద్ తుక్కుగూడ నందు జరగనున్న కాంగ్రెస్‌పార్టీ విజయభేరి సభకు బయలుదేరి వెళ్లిన్నారు. మాజీ ఎమ్మెల్యే పాయం తన క్యాంపు ఆఫీసు వద్ద భారీ కాన్వాయ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**విమోచన దినోత్సవం...:**

మణుగూరు మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మాజీ



ఎమ్మెల్యే. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, టీబీ సుబ్బారెడ్డి, జి.కనకయ్య, పల్లపు తిరుమలేష్, పాల్వంచ రాములు, మాదాడి రాజేష్, బల్లెం సురేష్, డి.మధుకుమార్, చింతల కృష్ణ, కట్బూరి శ్రీను, కుమార్, నగేష్, తమ్మిశెట్టి సాంబ, మైబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్, స్వచ్ఛసేవ ర్యాలీ

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్17 :




మణుగూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం కేంద్రప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛభారత్, స్వచ్ఛసేవ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయం నుంచి పూలమార్కెట్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, అడబాల నాగేశ్వరరావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాము స్టూడియో ఆత్మీయ సమ్మేళనం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్17 :



మణుగూరు పట్టణంలో రాము స్టూడియో ఆధ్వర్యంలో స్నేహాగార్డెన్స్ లో ఆదివారం ఆత్మీయసమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 40ఏళ్లుగా రాముస్టూడియో నిర్వహించబడుతున్న సందర్భంగా అక్కడ పనిచేసి, పనినేర్చుకొని వివిధ జిల్లాల్లో స్థిరపడిన శిష్యులందరినీ ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. అందరూ కలిసి 40వసంతాల వేడుకలను జరుపుకున్నారు. తొలుత కేక్ కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల నర్సింహారావు, జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి వెంకటపతిరాజు, కోశాధికారి శోభన్‌బాబు, రాము స్టూడియో యజమాని గాజుల పూర్ణచందర్‌రావు, కృష్ణ స్టూడియో యజమాని వన్నం కృష్ణమోహన్, లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 24వరకు దోస్త్ ప్రవేశాలు

**- మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్17 :



మణు గూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల నందు ఖాళీ సీట్ల భర్తీకోసం ఈ నెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు చివరి విడత ప్రవే శాలకు అవకాశ ముందని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులు డిగ్రీ కళాశాలలో ప్రవేశం కోసం వెంటనే కళాశాలలో సంప్రదించాలన్నారు. ముఖ్యంగా డిగ్రీ ప్రవేశాలకు ఇదే చివరి అవకాశమని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యాసంవత్సరం నష్టపోకుండా ప్రవేశం పొందాలని అన్నారు. మణుగూరు డిగ్రీ కళాశాలలో బీఏ ఇంగ్లీషు మీడియం, తెలుగు మీడియం, బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ(ఎంపీసీ), బీజెడ్సీ నందు ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశం పొందవచ్చునని ఆయన తెలిపారు.

## బీజేపీ ఆధ్వర్యంలో విమోచదినోత్సవ వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్17 :



మణుగూరు పట్టణ, మండల బీజేపీ కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా జాతీయజెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యవర్గసభ్యులు జంపన సీతారామరాజు, పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, జి.వెంకటేశ్వర్లు, భూక్య ప్రసాద్, రోహిత్, గౌతమ్, రహీం, గౌస్, రవి, మున్నా, రాజేష్, అశోక్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## టీవీ రిపోర్టర్‌పై దాడి

**- పోలీసులకు ఫిర్యాదు**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్17 :



మణుగూరు పట్టణంలో టీవీ రిపోర్టర్‌పై దాడిచేసిన బీఆర్ఎస్ నాయకునిపై మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 16న మణుగూరు పట్టణంలో బిగ్‌టీవీ రిపోర్టర్ ప్రసాద్‌పై బీఆర్ఎస్‌పార్టీ నాయకుడు ఆవుల నర్సింహారావు దాడి చేయడంతో బాదితుడు పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

పినపాక, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



విశ్వకర్మ జయంతి వేడుకలను స్వర్ణకార సంఘం, విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని దుగినేపల్లి గ్రామంలో విశ్వ బ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షులు సింహాద్రి పోతురాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విశ్వకర్మ జెండా ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో గల శివాలయంలో విశ్వకర్మ యజ్ఞ పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచనదినోత్సవం


అశ్వాపురం, సెప్టెంబర్17, ప్రభాతవార్త.



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో మొండికుంటలో జాతీయజెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్రనాయకులు, అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ కమిటిసభ్యులు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 1947ఆగస్టు15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణాలో నైజాం నవాబుల పరిపాలన కొనసాగిందని, వారి వికృతచేష్టలకు అనేకమంది ప్రానాలు కోల్పోవడంతో స్పందించిన ఆనాటి కేంద్ర హోంశాఖా మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ సైనికచర్య చేపట్టి 1948సెప్టెంబర్17న తెలంగాణాకు విముక్తి కలిగించారని తెలిపారు. తెలంగాణ ఉద్యమసమయంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆనాటి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేసిన కేసీఆర్ అధికారంలోకి వచ్చాక మజ్లీస్‌పార్టీకి భయపడి వారికి తొత్తుగా వ్యవహరిస్తూ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాల్సిన అవసరంలేదని మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విమోచనదినోత్సవ ప్రాముక్యతను పాఠ్యపుస్తకాల్లో చేర్చి, సెలవుదినంగా ప్రకటించాలని ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలల్లో జాతీయజెండాను ఎగురవేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య, జిల్లా కార్యవర్గసభ్యులు సురకంటి లింగారెడ్డి, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి, మండలనాయకులు సురకంటి గంగారెడ్డి, జాలె రవీందర్‌రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓరుగంటి ఆధ్వర్యంలో విజయభేరికి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు

అశ్వాపురం, సెప్టెంబర్17, ప్రభాతవార్త.




హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఆదివారం సాయంత్రం కాంగ్రెస్‌పార్టీ నిర్వహించనున్న విజయభేరి సభకు పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దసంఖ్యలో బయలుదేరారు. ఈ సందర్భంగా ఓరుగంటి మాట్లాడుతూ సభకు కాంగ్రెస్ జాతీయ నాయకులు హాజరవుతున్నారని, తెలంగాణాను ఇచ్చిన శ్రీమతి సోనియాగాంధీ ఇచ్చే ఐదు హామీలద్వారా రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి ఓటుద్వారా రుణం తీర్చుకునేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా వున్నారని అన్నారు.

# చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే



**ఇల్లందు అర్బన్ ప్రభాతవార్త:**

మహిళలపై వివక్ష పోవాలంటే చట్టసభల్లో వారికి 33 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిన ఆవశ్యకత అత్యవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బిఆర్ఎస్ పట్టణ మహిళా కమిటీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చట్ట సభలో 33 శాతం బీసీ రిజర్వేషన్, 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు రెండింటిని ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్న పార్లమెర్ ప్రత్యేక సమావేశాల్లో ఆమోదించాలంటూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేస్తున్న పోరాటానికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు తాము ఈ ఆందోళన నిర్వహించమని అన్నారు. రాజకీయాల్లో కూడా మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. పార్లమెంట్ చట్ట సబల్లో 33 శాతం బీసీలకు, 33 శాతం మహిళలకు రిజర్వేషన్ అమలయ్యేలా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో బిల్లులు ప్రవేశపెట్టి ఆమెదించచేల చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలపై వివక్ష పోవాలంటే చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ ఇవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, 2వ వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి, 13వ వార్డు కౌన్సిలర్ కడకంచి పద్మ, 15వ వార్డు కౌన్సిలర్ చీమల సూజత, 16వ వార్డు కౌన్సిలర్ గిన్నారపు రజిత, 24 వార్డు కౌన్సిలర్ వాంగుడోత్ తార, 11 వార్డు కౌన్సిలర్ జెకె శీను, 1వ వార్డు కౌన్సిలర్ వారా రవి, 3వ వార్డు కౌన్సిలర్ కోక్కు నాగేశ్వరరావు, 4వ వార్డు కౌన్సిలర్ అజాం, బిఆరఎస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజూరి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 తెలంగాణ విద్రోహ దినమే:గుమ్మడి



**ఇల్లందు అర్బన్ ప్రభాతవార్త:**

సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విద్రోహ దినమే అని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంధా రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. సీపీఐ(ఎంఎల్) ప్రజాపంధా ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో గుమ్మడి నరసయ్య పాల్గొని, మాట్లాడుతూ.. తెలంగాణలో కమ్యూనిస్టుల పట్టును ధ్వంసం చేయడం, ప్రజల పోరాటాన్ని, కమ్యూనిస్టుల సాయుధ పోరాటాన్ని నెత్తురు టేరుల్లో ముంచడం 1948 సెప్టెంబర్ 17 పటేల్ పోలీస్ యాక్షన్ అసలు లక్ష్యం అని, అందుకే సెప్టెంబర్ 17 తెలంగాణ సాయుధ పోరాటానికి, ప్రజల విజయాలకు విద్రోహం జరిగిన రోజు అని, ముమ్మాటికీ అది నిజాం, పటేల్, నెహ్రూ సైన్యం కూడబలుక్కుని విద్రోహం జరిపిన సెప్టెంబర్ 17 విద్రోహ దినంగా పాటిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమలో పార్టీ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, పట్టణ కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి, నాయకులు పల్లి మల్లేష్, కే.వీరన్న, పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృధ్వి, శ్రీశ్రీ, గణేష్, పార్థు, తరుణ్, సాయి పాల్గొన్నారు.

## బొగ్గు ఘనిని కార్మికుల జీతాల జోలికొస్తే సహించేది లేదు



**ఇల్లందు అర్బన్ ప్రభాతవార్త:**

11వ వేతన ఒప్పదం కార్మికులకు అగ్రిమెంట్ చేసుకుని జూన్ నెలలో అమలు కోసం సర్క్యులర్ జారీ చేయగా దాని అడ్డుకునేందుకు జబల్పూర్ హైకోర్టులో కేసు వేసిన అధికారులను సిఐటియు హెచ్చరిస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు అన్నారు. సోమవారం జరిగిన ఫీట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. బొగ్గు గని కార్మికుల జీతాల విషయాలలో ఎలాంటి ఆటంకం భవిష్యత్తులో కల్పించిన రాబోయే కాలంలో కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఇన్చార్జి ఎండి.అబ్బాస్, నాయకులు కుకట్ల శంకర్, సిరాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినం



**ఇల్లందు అర్బన్ ప్రభాతవార్త:**

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ ఇల్లందు పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ కార్యాలయం, వివిధ వార్డులలో జాతీయ పతాకావిష్కరణ ఘనంగా నిర్వహించారు. నైజాం విముక్త అమృతోత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొల్లి సంజీవ రెడ్డి, ఉపాధ్యక్షులు శివకుమార్, ఖండెల్ వాల్, ప్రధాన కార్యదర్శి రేవళ్ళ నాగరాజు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మావునురి మాధవ్, గిరిజన మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోడ సురేందర్, సీనియర్ నాయకులు మిరియాల వెంకటేశ్వర్లు, దోమల మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్



**కామేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,అనుబంధ సంఘాల బాధ్యులు,యువజనులు ఆదివారం వివిధ వాహనాల్లో రాష్ట్ర రాజధాని హైదారాబాద్‌లో ప్రతిష్టాత్మాకంగా నిర్వహించిన విజయభేరి సభకు భారీగా తరలివెళ్లారు. .తొలుత గ్రామాల్లో పార్టీ జెండాలు,బ్యానర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం వారు సభకు బయలుదేరి వెళ్లారు.తరలివెళ్లిన వారిలో జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి,ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,ఎంపిటిసిలు నల్లమోతు లక్ష్మయ్య,రాంరెడ్డి జగన్నాధరెడ్డి,మాలోత్ శంకర్‌నాయక్,సర్పంచ్ కిన్నెర నాగయ్య,నాయకులు చామంతుల విశ్వనాధం,బూరుగు వీరయ్య,మధ్యాహ్నపు రమేష్,ఆలోత్ మోహన్,మాలోత్ ప్రేమ్‌కుమార్,బిసి సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవెండ్ల రామకృష్ణ,అజ్మీరా శివ,ఆలోత్ శివ,సర్పంచ్ బాలు నాయక,రాయలభాస్కర్‌రావు.తంగిళ్లపల్లి తిరుపతయ్య తదితరులు ఉన్నారు.



# ఇల్లెందు వార్త

## బదిలీల కొరకు ఉపాధ్యాయులు ఉద్యమాలకు సిద్ధమవ్వాలి

**కామేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

బదిలీల కొరకు ఉపాధ్యాయులు ఉద్యమాలకు సిద్ధమవ్వాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.హరిసింగ్ రాథోడ్ ఆదివారం పిలుపునిచ్చారు.ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ,ప్రాథమిక పాఠశాలలో పనులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు గత 7సంవత్సరాల నుండి బదిలీలు జరగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.బదిలీలు చేయాలని అధికారులకు అనేక సార్లు విన్నవించిన ఫలితం లేకపోయిందని వాపోయారు.బదిలీలకు జీవో 3ని సాకు చూపుతూ కాలయాపన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.బదిలీలకు జీవో నెం: 3కు సంబంధమే లేదు అన్నారు.ఏజెన్సీ ప్రాంత గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు పదోన్నతుల్లో న్యాయం చేయాలనుకుంటే జీవో నెం: 3ను న్యాయస్థానం కొట్టివేసిన వెంటనే ప్రత్యామ్నాయంగా మరో (జీవో నెం:3 లాంటి) జీవోను విడుదల చేయవచ్చు అన్నారు.కానీ జిల్లా,మండల పరిషత్ ఉపాధ్యాయులకు లేని షరతులు కేవలం గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకే ఉంటాయా...? మారుమూల ఏజన్సీ ప్రాంతాల్లో సర్వీస్ చేస్తున్నా గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులంటే అందరికీ చులకన అయిపోయిందన్నారు.సహనం కోల్పోయే స్థితిలోకి రానీయకుండా త్వరగా బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని కోరారు.బదిలీల షెడ్యూల్ విడుదల చేయ్యని పక్షంలో అన్నీ సంఘాల్లో (టీడబ్ల్యు జెఏసి) ఉన్న ప్రభుత్వ గిగిజన సంక్షేమ ఉపాధ్యాయులందరూ సమిష్టిగా ఉద్యమాలకు సిద్ధం అవ్వాలని కోరారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా సూపర్ న్యుమరి ఉపాధ్యాయులకు,రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులు కల్పించే వరకు వివిధ రూపాల్లో ఉద్యమాలు చేయటానికి సిద్ధపడాలని అన్నారు.

## ఒక అడుగు పరిశుభ్రత వైపు



**కామేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరు ఒక అడుగును పరిశుభ్రత వైపు వేయాలని సర్పంచ్ అజ్మీర అర్జున్,ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య,పంచాయితీ కార్యదర్శిపెండ్ర అనిల్‌కుమార్,సీనియర్ జర్నలిస్టు కోటగిరి రాము,ఆర్‌కెపురం పంచాయితీ కార్యదర్శి హట్కర్ పార్వతి పిలుపు నిచ్చారు.మండల కేంద్రమైన



కామేపల్లిలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, యువజనులు,పంచాయితీ సిబ్బంది చీపర్లు పట్టి ఊడ్చి రోడ్లను శుభ్రం చేశారు.స్వచ్ఛతపైర్యాలీ,మానవహారం,ప్రతిజ్ఞ,అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ చెత్త చెదారాన్ని తొలగిద్దాం...పరిశుభ్రమైన స్వచ్ఛ గ్రామంగా కామేపల్లిని తీర్చిదిద్దుదాం...అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ పాలకవర్గ సభ్యులు కన్నమాల వెంకటేశ్వర్లు,గ్రామపెద్దలు భాగం రామారావు,కేసగాని నాగయ్య,పంచాయతీ సిబ్బంది,శీలపాక శేషయ్య,పెరుగు శ్రీను,కన్నెబోయిన హనుమంతరావు,అజ్మీర రమేష్,అజ్మీర నవీన్,అజ్మీర భక్తియా,వర్ల ఇసాక్,మేకల రామారావు,వీరు,మిషన్ భగీరధ లైన్‌మెన్ కనికరపు సంపత్,షాహీదా తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి



*అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త*

అంగన్‌వాడీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలంటూమండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, సర్పంచ్ బోడా పద్మకు ఆదివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది మాట్లాడుతూ గత వారం రోజులుగా తమ డిమాండ్ల సాధనకు సమ్మె చేస్తుంటే అండగా ఉండాల్సి న అధికారులే అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగుల గొట్టి తమ విధులను పంచాయతీ సిబ్బందితో చేయించటాన్ని ఖండించారు. ఎన్నో సంవత్స రాలుగా చాలీ చాలని జీతాలతో, సక్రమమైన వసతులు కూడా కల్పించకుండా అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసి తమతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, సమస్య పరిష్కారమయ్యేవరకు సమ్మె వీడేదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో భారతి, సుభద్ర, యంపిటిసి కృష్ణారెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:*

హైదరాబాద్‌లో జరుగుతున్న కాంగ్రెస్ విజయభేరి సభకు అశ్వారావుపేట నుండి కాంగ్రెస్ నాయకులు ఆదివారం పలువురు బయలు దే రి వెళ్ళారు. నాయకులు జేష్ట సత్యనారాయణ చౌదరి ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనంలో హైదరాబాదన రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో జరుగుతున్న సభకు తరలివెళ్ళారు.

## వినాయకపురంలో విశ్వకర్మ జయంతి



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:*

విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని వినాయకపురం గ్రామంలో ఆదివారం విశ్వకర్మ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ విశ్వకర్మ అనే భగవంతుడు ఒక కులానికి, ఒక మతానికి సంబంధించినది కాదని ఏవత్ ప్రపంచంలోనే వృత్తి దారులు అందరికి ఒక భగవంతుడు అని అన్నారు. చేతి వృత్తుల వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విదాల సహకరిస్తూ పలు పథకాలు అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామలక్ష్మి, ఎంపిటిసి మారుతీ లలిత, బిర్రం వెంకటేశ్వరావు, మోహన్‌రెడ్డి, శంకరాచారి, లక్ష్మినారాయణ, రత్నచారి, బ్రహ్మాచారి, నర్సి ంహారావు, సోమలింగా చారి, నిరంజన్ పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహరోజే

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:*

సెప్టెంబర్ 17 ముమ్మాటికి తెలంగాణ ప్రజలకు విద్రోహ దినమే అని సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నేడు పలు పార్టీలు, సంస్థలు ఒకరు విమోచన రోజు అని మరొకరు విలీనమని చెబుతున్నారని కాని ఈ రోజు తెలంగాణ ప్రజలకు ద్రోహం జరిగిందని తెలిపారు. కమ్యునిష్టు పార్టీ నాయకత్వంలో భూమికోసం, భుక్తికోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ తిరుగుబాటు జరిగిందని ఈ పోరాటంలో 4వేల మంది అమరత్వం పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దా భిక్షం, గోకినేపల్లి ప్రభాకర్, అమర్లపూడి రాము, నూపా భాస్కర్, కల్లూరు కిషోర్, లక్ష్మణ్, రామకృష్ణ, బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.



## పట్వారిగూడెంలో గణపతి విగ్రహాల పంపిణీ




*దమ్మపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామంలో వినాయక చవితి పండును పురష్కరించుకొని భక్తులకు మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పలువురికి ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ జంగాల రాము, చీమకుర్తి దుర్గ ప్రసాద్, పరిటాల నాగచక్రధర్‌రవు, పైడి రాంబాబు, వాగు సాంబశివరావు, సత్యనారాయణ, కొనకళ్ళ కృష్ణారావు, రామారావు, నరేష్, శ్రీనివాసరావు, కోటేశ్వరి, గీతిక, తేజస్వి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో వేడుకలు



*దమ్మపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రం దమ్మపేటలో ఆదివారం తెలంగాణ విమోచన దినం మరియు విశ్వకర్మ జయంతి, ప్రధాని నరేంద్రమోడి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు దార నాగేశ్వరరావు, విశ్వేశ్వరరావు, , ముత్యాలరావు, మడివి రవి, లక్ష్మణరావు, కృష్ణవేణి, నాగరాజు, సత్యనారాయణ, శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



*దమ్మపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:*

దమ్మపేట మండలంలో ఆదివారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దమ్మపేటలో గల బ్రహ్మంగారి ఆలయం వద్ద జెడా ఆవిష్కరించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్య అతిదిగా శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం నుండి మందలపల్లి సెంటర్ వరకూ నిర్వహించిన ద్విచక్రవాహన ర్యాలీలో మెచ్చా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో దమ్మపేట పట్టణంలో గల శివాలయానికి రూ.50లక్షలు, వేణుగోపాల స్వామి ఆలయానికి రూ.50లక్షల నిధులను ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే మంజూరి చేయించారు. ప్రజా సమస్యలను అడిగి ఎమ్మెల్యే తెలుసున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, సర్పంచ్‌లు ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావు, మడివి దుర్గ, యార్లగడ్డ బాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ, పగడాల రాంబాబు, అబ్దుల్ జిన్నా, విశ్వకర్మ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

## మేర కులస్థులను ప్రభుత్వం ఆదుకోవాలి



*దమ్మపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:*

మేర కులస్థులను ప్రభుత్వం ఆదుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడహక్ కమిటీ కో కన్వీనర్ తాళ్ళ రవి పేర్కొన్నారు. ఆదివారం దమ్మపేట విశ్రాంతి ఉద్యోగుల భవనంలో మేర సంఘ సమావేశం గట్ల సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థికపరమైన అంశాలతో పాటు ప్రభుత్వం టైలరింగ్ చేసే వారితో పాటు మేర కులానికిచెందిన వారై ఉండి చేతివృత్తులతో జీవనం సాగిస్తున్న వారిని గుర్తించి బిసి బంధు లక్ష రూపాయలు ఇవ్వాలని కోరారు. మేర కులస్థులను ఆదుకునే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళాలని పేర్కొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:*

మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదామని పలువురు వక్తలు పేర్కొన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురష్కరించుకొని ఆదివారం పట్టణంలో కెమిలాయిడ్స్ ఆధ్వర్యంలో, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలు, విఘ్నేశ్వర పూజా విధానం పుస్తకాలను అందజేశారు. ఈ క్రమంలో వక్తలు మాట్లాడుతూ పర్యావరణనాన్ని పరిరక్షించే విధంగా వినాయక చవితి పండుగను మనం జరుపుకోవాలని అందరూ మట్టి వినాయకుల్ని పూజించాలని అన్నారు.

## ఘనంగా నరేంద్రమోడి జన్మదిన వేడుకలు



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:*

భారత ప్రధాని నరేంద్రమోడి జన్మదినం సందర్భంగా బిజెపి ఆద్వర్యంలో ఆదివారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా బిజెపి విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద పూలమాలలు వేసి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం విశ్వబ్రాహ్మనుడు కామేశ్వరరావు శాలువాతో సత్కరించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్‌లు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ గొట్టిపూళ్ళ దుర్గా శ్రీనివాసరావు, మడకం రమేష్, వెంకటనాయుడు, బుచ్చిబాబు, ఎస్‌విటి కొండ, చెన్నారావు, అప్పారావు, రాజేష్, కుమార్‌రాజ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు అనుగుణంగా గణేష్ ఉత్సవాలు న్విహించుకోవాలి

*కారేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :*

గణేష్ ఉత్సవాల సందర్భంగా కమిటీ నిర్వాహకులు నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని కారేపల్లి రూరల్ సీఐ బి తిరుపతిరెడ్డి ఎస్సై పి రామారావులు అన్నారు కారేపల్లి పోలీస్ స్టేషన్ నందు ఆదివారం గణేష్ ఉత్సవాల కమిటీ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా కారేపల్లి రూరల్ సిఐ ఎస్ఐ లు మాట్లాడుతూ గణేష్ విగ్రహాల ప్రతిష్ట కోసం అన్ని అనుమతులు ముందుగా సంబంధిత అధికారుల నుండి తీసుకోవాలన్నారు అనుమతి కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు కమిటీ సభ్యుల యొక్క వివరాలు అనగా అధ్యక్షుడు, కార్యదర్శి సభ్యుల వివరాలు





నిర్వాహకుల పేర్లు సంప్రదించే ఫోన్ నంబర్లు పొందుపరచాల్సిందన్నారు. మండపం ఉంచు స్థలం ప్రైవేట్ వ్యక్తికి చెందినదైతే, నిర్వాహకులు విగ్రహాలను రహదాస్పద ప్రదేశాల్లో ప్రతిష్టించకూడదని విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మండపాల వద్ద డిజే లకు అనుమతి లేదనిసమయం ఉదయం 6.00 నుండి రాత్రి 10.00 వరకు మాత్రమే వినియోగించాలన్నారు గణేష్ ఉత్సవ కమిటీ వారుసంబంధిత అధికారుల నుండి సరైన అనుమతులు తీసుకోవడంతోపాటు. శాంతియుతంగా నిర్వహించేందుకు స్థానిక పోలీసులకు సహకరించాల్సిందిగా కోరారు.

..............................................

## ప్రపంచానికి దిక్సూచి విశ్వకర్మ

*కారేపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :*

విశ్వకర్మ ప్రపంచానికి దిక్సూచి అని, సకల చరాచర సృష్టికి మూలం విశ్వకర్మ అని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మోజు రామ్మూర్తి, వేములూరి కోటాచారి ఆదివారం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకల సందర్భంగా ఆది గురువు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సకల చరాచర సృష్టికి మూల కారకుడైన విశ్వకర్మ జయంతిని కులమతాలకతీతంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. విశ్వకర్మ లేనిదే సృష్టి లేదని, అలాంటి సృష్టికర్త అయిన విశ్వకర్మను మనం నిత్యం పూజించి ఆయన కృపకు పాత్రులు కావాలన్నారు. జగద్గురు అయిన విశ్వకర్మ మానవులంతా ఒకటేనని మనుష/లంతా ఒకరిపై ఒకరు ప్రేమానురాగాలతో జీవించాలని సూచించారన్నారు. విశ్వకర్మ సృష్టితోనే నేడు ప్రపంచంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందాయన్నారు. మానవాళి మనుగడ కోసం వాయువు, అగ్ని, నీరు, భూమి, ఆకాశం సృష్టించి సమాజానికి అందించిన ఆదిగురువు అన్నారు. తొలుత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ




సంఘం నేతలు అద్దంకి వీరభద్రచారి, పోలోజు రామాచారి, గుండోజు కృష్ణయ్యచారి, అనసూరి సత్యనారాయణ చారి, కల్లూరి నాగచారి, తుంగేళ్ళపల్లి వెంకేటశ్వర్లు, బొల్లోజు సతీస్‌చారి, వాసు, ఆకారపు రఘు, ఫోలోజు ఉపేంద్రచారి, మియాపురం నాగ మల్లయ్య, రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలు సిద్ధం

*కారేపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :*

సోమవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గణేష్ ఉత్సవాల కోసం కారేపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం వినాయక మండపాలను సిద్ధం చేశారు. భాద్రపద శుద్ధ చవితి రోజు వచ్చే వినాయక చవితి పండుగను మండల ప్రజలు ఏటా ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా గ్రామాలలో పలుచోట్ల మండపాలను ఏర్పాటు చేసి అందులో వినాయక విగ్రమాలను ఏర్పాటు చేసి ప్రతిరోజు ధూపదీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేస్తారు. మరి కొంత మంది తమ ఇండ్లలోనే వినాయకుని చిన్న విగ్రహాలను ఏర్పాటు చేసుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. తొలుత విఘ్నేశ్వరుని పూజిస్తే సంవత్సరం అంతా తాము చేసే పనులలో ఏలాంటి విఘ్నాలు కలగవని భక్తులు విశ్వసిస్తారు. ఈ పండుగలో ప్రత్యేక విశేషం ఏమిటంటే వినాయక విగ్రహాల చేతులలో పెద్ద లడ్డును ఉంచి ప్రతిరోజు పూజిస్తారు. చివరి రోజు ఆ లడ్డుకు వేలం పాట పెట్టి ఎక్కువ పాట పాడిన వారికి ఆ లడ్డును అందజేస్తారు. ఆ లడ్డు కోసం ఎంతో మంది భక్తులకు పోటీలు పడి మరీ ఎక్కువ దరకు పాట పాడుతుంటారు. తొలి రోజు నుండి చివరి రోజు వరకు ఎందరో దంపతులు వినాయక విగ్రహాల వద్ద పీఠలపై కూర్చుని ప్రత్యేక పూజలు



నిర్వహిస్తారు. 9రోజులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చివరి రోజు సాయంత్రం గణేష్ విగ్రహాలను సమీపంలోని చెరువులలో, లేదా నదులలో నిమజ్జనం చేశారు.

## నిరుద్యోగ యువతకు లయన్ విద్యాట్రస్ట్ అండ

*వైరా, సెప్టెంబర్17, ప్రబాతవార్త:*

నిరుద్యోగ యువతకు మంచి భరోసా ఇవ్వాలనే ఉద్దేశనయంతో లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వరనయంలో గత 18 సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని గాట్ అంబాసిడర్ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. స్థానికి కాపా మురళీకృష్ణ హాస్పిటల్ నందు క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ యువతకు, రైతులకు ఉపయోగపడే విధంగా విద్యాట్రస్ట్‌ను స్థాపించామని, ఆ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఆర్థిక, వివిధ రకాల సేవలు



అందించామని తెలిపారు. అందులో భాగంగా విద్యాట్రస్ట్ ద్వారా విద్యార్థినిగా లబ్ది పొందిన పావకంటి సునీత నేడు ఉన్నతస్థానంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తూ మరల తను కూడా విద్యాట్రస్ట్ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి భరోసా కల్పించాలనే ఉద్దేశ్యంతో సేవలందించడం చాలా అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తాటిపూడికి చెందిన పిడియాల ప్రియాంకకు డాక్టర్ మురళీకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న పాపగంటి సునీత భర్త సురేష్ సహకారంతో రూ40వేలు విలువ చేసే ల్యాబ్‌టాప్ కంప్యూటర్ అందించారు. ఈకార్యక్రమంలో వుంద్రు శ్యామ్‌బాబు, చింతలపూడి వెంకటేశ్వరరావు, రవి, చింతోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో ఘనంగా విశ్వకర్మ జయంతి

*వైరా, సెప్టెంబర్7, ప్రబాతవార్త:*

విశ్వకర్మ జయంతి సందర్భంగా వైరాలోని స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద గల వీరబ్రహ్మేంద్రస్వామి మందిరంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మలు సమాజంలో అన్ని వర్గాల వారికి తన చేతివృత్తుల ద్వారా కళా నైపుణ్యంతో అనేక రకాలుగా ఉపయోగపడుతున్నారని అనానసరు. విశ్వకర్మ జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంగా చేయడం చాలా సంతోషంగా ఉందనానసరు. ఈ కార్యక్రమంలో రుద్రాక్షల నర్సింహాచారి, దంతోజు వెంకటేశ్వర్లు, చింతోజు నాగేశ్వరరావు, అనంతాచారి, రంగు శ్రీనివాసరావు, సుబ్బాచారి, లక్ష్మీనారాయణ, రమణచారి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




## గాదెపాడు పంచాయతీ కార్యాలయానికి స్థలం వితరణ



*కారేపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :*

సింగరేణి మండలం గాదెపాడు గ్రామపంచాయతీ నూతన కార్యలయ భవన నిర్మాణానికి గాదెపాడు కు చెందిన దాచేపల్లి కృష్ణారెడ్డి మోహన్ రెడ్డిలు ఐదు గుంటల స్థలాన్ని వితరణగా ఆదివారం అందజేశారుగాదెపాడు పంచాయతీ భవన నిర్మాణానికి తమ వంతు సహకారంగా మా తండ్రి దాచేపల్లి గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థం 5 కుంటల భూమిని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇస్తున్నట్లు దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, గ్రామ సర్పంచ్ కెలోత్ స్వప్న, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నానబాల మల్లయ్య, గ్రామ కార్యదర్శి కన్నెబోయిన వెంకటేశ్వర్లు, మత్స్య సొసైటీ ప్రెసిడెంట్ పంతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు



*కారేపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ తలనఇల సోనియాగాంధీ చేపట్టిన రాజీవ్ విజయభేరిని జయప్రదం చేయాలనే లక్ష్యంతో ఆదివారం కారేపల్ల మండల కేంద్రం నుండి తలారి చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరారు. భాణాసంచాలు కాల్చి పార్టీ జెండాలను ఊపి వాహనాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అద్యక్షుడు చంద్రప్రకాష్ మాట్లాడుతూ..... రాష్ట్రంలో అధికారాన్ని కైవసం చేసుకోవలనే పట్టుదలతో ఉన్న కాంగ్రెస్... హైదరాబాద్ తుక్కుగూడలో విజయభేరి సభ నిర్వహించనుందని, సీడబ్ల్యూసీ సమావేశాల కోసం కోసం భాగ్యనగరానికి వచ్చిన పార్టీ అగ్రనేతలు సైతం బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సోనియాగాంధి పిలుపు కోసం ఎదురుచూస్తున్నారని, ఇందులో భాగంగానే స్వతంత్రంగా కార్యకర్తలు ఈ భారీ బహిరంగ సభకు బయలుదురడం శుభ సూచికమని అన్నారు. బహిరంగ సభకు బయలుదేరి వెళ్ళిన వారిలో మండలంలోని 41 గ్రామ పంచాయితీలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*వైరా, సెప్టెంబర్17, ప్రబాతవార్త:*

సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ వైద్యులు చీకటి భారవి, బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో నపతి మూడో ఆదివారం క్రమం తప్పకఉండా జరిగే వైద్యశిబిరం విజయవంతం నిర్వహించారు. ఈ సందర్భంగా భారవి, రాంబాబు మాట్లాడుతూ వాతావరణ మార్పులు వలన సీజనల్ వ్యాధులు, వైరల్ ఇన్ఫెక్షన్ జ్వరాలు, పెరుగుతున్న పరిస్థితి ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లేకపోతే కుటుంబాల ఆర్థిక పరిస్థితులపై ప్రభావం చూపుతుందని అనానరు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జట్ల రంగారావు, పిల్లలు మర్రి సుబ్బారావు, బొంతు సమత, తోట నాగేశ్వరరావు, గుడిమెట్ల మోహన్‌రావు, రజిత, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, కంభంపాటి సత్యనారాయణ, అనుమోలు రామారావు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో విశ్వకర్మ జయంతి వేడుకలు

*తల్లాడ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

విశ్వకర్మ జయంతి సందర్భంగా తల్లాడలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండారు వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు ఐక్యతగా సమస్యలపై ఉద్యమించాలని, ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక రాయితీలు కల్పించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో విశ్వబ్రాహ్మణులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కోశాధికారి తాటికొండ కృష్ణ, గౌరవ అధ్యక్షులు బాజోజు శేషభూషణం, సంఘ సభ్యులు వుల్లి శ్రీనివాసరావు, వుల్లి పార్థసారథి, కొక్కొండ సత్యం, సుబ్రహ్మణ్యం, బండారు భాస్కర్, నాగార్జున్, బాజోజు రామకృష్ణ, సున్నం బ్రహ్మం,



పరిపూర్ణచారి, బండారు శ్రీను, రంగాచారి, వీరభద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భవిష్యత్ మార్గదర్శకాల అవగాహనను సద్వినియోగం చేసుకోవాలి

*చర్ల, ప్రభాతవార్త :*

గిరిజన విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్ మార్గదర్శకాలకై అవగాహన కార్యక్రమాలు నిర్వహిచడం జరుగుతుందని విద్యార్థులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ అన్నారు. ఆదివారం చర్ల మండలం పెద్ద మెడిసిలేరు గిరిజన సంక్షేమ శాఖ బాలికల పాఠశాల ఆవరణలో నిర్మాణ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో కెరియర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మట్లాడుతూ వెరిజాన్ కంపెనీ నిర్మాణ సంస్థకు అందించిన వాహనం ద్వారా ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలలో ఈనెల 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు 9వ తరగతి నుండి డిగ్రీ వరకు విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు భవిష్యత్ మార్గదర్శకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడంలో భాగంగా



ఈరోజు ఈ పాఠశాలకు చిత్రాలను ఉపాధ్యాయులు హాస్టల్ వార్డెన్లు దీనికి సంబంధించిన అంశాలను విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఈ పవర్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థినిలు అవగతం చేసుకొని చదువుపై మక్కువ పెంచుకోవాలని, సంబంధిత ఉపాధ్యాయులు చూపిన చిత్రాలను మరల పిల్లలకు తెలియజేయాలని, ఇట్టి సదవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం కావాలని ఆమె అన్నారు. అనంతరం కెరియర్ గడియన్స్ సంబంధించిన అభ్యాసికాలు, పుస్తకాలు విద్యార్థినిలకు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ అనురాధ నిర్మాణ ఆర్గనైజేషన్ సీనియర్ కౌన్సిలర్ కళింగ జూనియర్ కౌన్సిలర్ సాయిబాబా పైలట్ ఉదయ్ కుమార్ తదితరుల పాల్గొన్నారు.

## ఆదివాసీ న్యాయవాదులు ఏజెన్సీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని ఐటిడీఏ ప్రాంగణంలోని పీఆర్సీ భవనం నందు రాష్ట్ర ఆదివాసీ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి హాజరైన ఆదివాసీ న్యాయవాదులకు రెండు రోజులు శిక్షణా తరగతులు నిర్వహించారు. శని, ఆది వారాలలో నిర్వహించిన ఈ తరగతులకు సంఘ అధ్యక్షుడు చీమల నరసింహారావు అధ్యక్షతన వహించగా సీనియర్ న్యాయవాది పల్లా త్రినాధరావు మాట్లాడుతూ .. ఏజెన్సీ చట్టాలపై అవగాహన కల్పించగా క్రిమినల్ చట్టాలపై విశ్రాంతి పబ్లిక్



ప్రాసిక్యూటర్ కోట దేవదనం శిక్షణ ఇచ్చారు. రెండవ రోజు జరిగిన శిక్షణ తరగతులకు ముఖ్య అతిధిగా ఎం.వీ.రవీంధ్రనాథ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భద్రాచలం రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం యొక్క తీర్పలతో సహా ఎల్‌టీఆర్ చట్టాలపై న్యాయవాదులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ తరగతులకు 30 మంది ఆదివాసీ న్యాయవాదులు హాజరు కాగా పాయం రవివర్మ ఆదివాసీ న్యాయవాది వందన సమర్పణ చేశారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి

### -సృష్టికి మూలకర్త విశ్వకర్మ

### -చిన్నఅరుణాచల వ్యవస్థాపకుడు శివనాగస్వామి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్నఅరుణాచలంలో విశ్వకర్మ జయంతి మహోత్సవం ఆదివారం ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సనాతన ధర్మానికి మూలకర్త విశ్వకర్మ అని, సూర్యుడు కన్యారాశిలో ప్రవేశించినప్పుడు ప్రతి సంవత్సరం విశ్వకర్మ జయంతిని జరపడం ఆనవాయితీగా వస్తుందని శివనాగస్వామి తెలిపారు. విశ్వమంతటా వ్యాపించి ఉన్నందునే విశ్వకర్మగా పేరుగాంచి భగవంతుడిగా అవతరించాడని భక్తులకు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వకర్మ వైభవాన్ని శివనాగస్వామి భక్తులకు వివరించారు.

## భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



*గార్ల, సెప్టెంబర్17 ప్రభాతవార్త:*

హైదరాబాద్‌లోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టి ఆద్వర్యంలో నేడు నిర్వహించనున్న విజయభేరి మహసభకు మండలం నుండి భారిసంఖ్యలో కాంగ్రేస్ శ్రేణులు తరలివెళ్ళారు. ఆదివారం మండల పార్టి కార్యాలయంలో మండల అద్యక్షులు ధనియాకుల రామారావు జెండాను ఆవిష్కరించి, అమరవీరుల స్థూపంవద్ద నివాళ్ళు అర్పించారు. అనంతరం సోనియాగాంధి విజయభేరి సభకు భారిగా బయలుదేరిన కాన్వాయ్‌ల ర్యాలీని ఆయన గుండా వెంకటరెడ్డితో కలిసి జెండాఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండారాము, గుగులోత్ శ్రీనివాస్, జవ్వాజి శ్రీనివాస్, ఆడెపు వెంకటేశ్వర్లు, హత్తిరాం, బాదావత్ రవి, పృద్విరాజ్ చౌహన్, భూక్య నాగేశ్వరావు, కోలకుమార్, బయ్యా సురేష్, కొముర్రాజు జగదీష్, ఎర్రగడ్డ శ్రీనివాస్, వీరస్వామి, తదితరులున్నారు.




## విజయభేరీ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



*కల్లూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

ఆదివారం హైద్రాబాద్ తుక్కుగూడలో జరగనున్న కాంగ్రెస్ విజయభేరి సభకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, డాక్టర్ మట్టా రాగమయి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కార్లలో భారీగా తరలివెళ్ళారు. ఈ కార్యకమ్రంలో నాయకులు లక్కినేని కృష్ణ, మండల సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ, సంగం రామకృష్ణ, శీలం నారాయణరెడ్డి, కెవిఆర్, యాకుబ్, రంగారెడ్డి, ఏనుగు సత్యంబాబు, ఎంపిటిసి గోపిరెడ్డి, పోట్రు సత్యం, ఉస్మాన్, మంగపతి, దేవల్ల శ్రీను, దారా రంగా, తురాబ్ అలీ, యనుముల రాము యాదవ్, బత్తుల రాము, షేక్ బాజి, కుక్కా రానా, ప్రభాకర్ చౌదరి, పంతులు, నల్లగట్ల పుల్లయ్య, పరిమి భరత్, ఉస్సేన్, రేపాకుల రామకృష్ణ, కృష్ణ, దామాల సురేష్‌బాబు, కాంగ్రెస్ పార్టీ కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అలాగే కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వనకూరి నరసింహారెడ్డి, గోసు వెంకటకృష్ణ తదితరులు తరలివెళ్ళారు.

## యాదవ కురుమలను గోస పెడుతున్న ప్రభుత్వం



*పెనుబల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

యాదవ కురుమలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోస పెడుతుందని గొర్రెల మేకల పెంపంకదారుల సంఘం జిల్లా కమిటి సభ్యుడు గాయం తిరుపతిరావు అన్నారు. మండల పరిధిలోని ముత్తగూడెం, బయ్యన్నగూడెం, తుమ్మలపల్లి, టేకులపల్లి, కుప్పెనకుంట్ల, కొత్త కారాయిగూడెం తదితర గ్రామాలలో ఆ సంఘం జిల్లా కమిటి సభ్యుడు గాయం తిరుపతిరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనరల్ బాడీ సమావేశాల్లో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదవ కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణిలో భాగంగా ఖమ్మం జిల్లాలో 16 వేల ఎనిమిది వందల నలభై నాలుగు మంది యాదవ కురుమలకు గొర్రెలు పంపిణీ చేయాల్సి ఉండగా 15 నెలల కాలంలో కేవలం 521 మందికి మాత్రమే గొర్రెల పంపిణి జరిగిందని, 11 వేల మంది డీడీలు కట్టి 15 నెలలుగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం ఇదిగో అదిగో అంటూ దాటవేస్తూ సాగదీత ధోరణితో ఎన్నికల వరకు నెట్టుకొచ్చారన్నారు. సమస్య పరిష్కారం కోసం యాదవ కురుమలు ఐక్యంగా పోరాడాలని, ఈ నెల 22న కలెక్టరేట్ మందు నిర్వహించే మహా ధర్నా కార్యక్రమంలో యాదవ కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## మద్యం షాపుల్లో దొంగతనం హాల్‌చల్

*సారపాక, ప్రభాతవార్త :*

సారపాకలో ఉన్న రెండు వైన్‌షాపుల్లో ఒక వైప్‌లో దొంగలు పడి మద్యం బాటిళ్ళు చోరీ చేశారు. ఉదయం వైన్‌షాపు తీయడానికి వచ్చిన వైన్‌షాపు యాజమాన్యం షాప్ తాళాలు పగలకొట్టి ఉండడం చూసి కంగు తిన్నారు. ఇదే తరహాలో పోయిన సంవత్సరం కూడా ఇంచుమించు ఇదే నెలఖరు సమయంలో వైన్‌షాపులో దొంగలు పడి చోరీ చేశారు. ఇలా ఇదే తరహాలో వైన్‌షాప్ టెండర్‌లు అయినా తరువాత వైన్‌షాపు దొంగలు పడడం వల్ల పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. వైన్‌షాపు యజ మాన్యం పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్లఆనికి చేరుకున్న ఎస్సై రాజ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రభుత్వ పధకాలను సద్వినియోగం చేసుకోండి:కందాళ



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పధకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. వివిద ఆసుపత్రులలో చికిత్సల అనంతరం ధరఖాస్తు చేసుకుని మంజూరైన 22 మంది లబ్దిదారులకు గానుసిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం నేలకొండపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆయన అందచేసారు. అలాగే, గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెయిన్‌బో ప్లెక్స్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఇటీవల రాయగూడెం గ్రామంలో కుమారుడు మృతి

చెందడంతో తీవ్ర విషాదంలో ఉన్న ఎంపిటిసి మెంబర్ పతానపు నాగయ్యను ఆయన పరామర్శించారు. అంతేకాక, ఇటీవల కొరట్లగూడెం గ్రామంలో మృతి చెందిన కాంగ్రేస్ నాయకుడు కొత్తపల్లి వీరయ్య మృతిని పురస్కరించుకుని మృతుడి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబానికి ఆర్ధిక సహాయంను ఆయన అందచేసారు. అలాగే, రాజేశ్వరపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఒంట కొమ్ము పుల్లారెడ్డిని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్

చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల రైతుబందు కన్వీనర్ శాఖమూరి సతీష్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, కోటి శ్రీనివాసరావు, గారపాటి నర్సింహరావు, కుండా శ్రీనివాసరావు, సామినేని వాసు, పాపినేని వెంకటనారాయణ, కైలాసపు వెంకటేశ్వర్లు, కొండా కనకప్రసాదు, కాటూరి ప్రసాదు, సామాల కోటేశ్వరరావు, నల్లాని మల్లిఖార్జునరావు, పగిడికత్తుల రాంబాబు, సూరేపల్లి వేణునాధం, దాసరి ఉదయ్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం




**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలు ఆదివారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కళాశాల చరిత్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆకళాశాల ప్రిన్సిపాల్ ఆలేటి పరంజ్యోతి ఎగురవేసారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి గల ప్రాధాన్యతను ఆమె వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఎన్.మాధవరావు, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ ఆర్.వెంకట్రాజమ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.కవిత, అధ్యాపకులు సిహెచ్ శ్రీనివాస్, జానకిరామారావు, కోటమ్మ, మాధవి, అనిత, బి.నాగేశ్వరరావు, వాణి, కోటేశ్వరరావు, అప్పారావు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్ధులు పాల్గొన్నారు.

# కేసిఆర్ కుటుంబ పాలన నుంచి విముక్తి కల్పించాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అవినీతి, కుటుంబ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించాలని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ పిలుపు నిచ్చారు. తెలంగాణ విమోచన దినోత్సవంను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు బిజేపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆయన ఎగుర వేసారు. అలాగే, ప్రధానమంత్రి నరేంద్రమోడి జన్మదినోత్సవంను పురస్కరించుకుని ఆయన కేక్‌కట్ చేసి అందరికి పంచారు. ప్రజలకు అన్నదానం చేసారు. ఈ సందర్భం గా నున్నా రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవంను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా జరపడం తెలంగాణ ప్రజలు సాధించిన విజయమని ఆయన చెప్పారు. కేసిఆర్ కుటుంబం చేతిలో బందీగా ఉన్న తెలంగాణ తల్లికి విముక్తి కల్పించేందుకు ప్రజలు బిజేపి పార్టీకి మద్దతుగా ఉండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, మండల ఉపాధ్యక్షుడు కాళింగ వెంకటేశ్వర్లు, యువమోర్చా మండల అధ్యక్షుడు నాగాచారీ, ప్రధాన కార్యదర్శి గోపి, నాయకులు బాలకృష్ణ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

శ్రీవిరాట్ భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఆదివారం నేలకొండపల్లి నందు విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మలు అందరూ గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్ధానిక పిఎస్సార్ సెంటర్ నందు జండాను నేలకొండపల్లి ఎస్ఐ బి.సతీష్ ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు తడిమళ్ళ ఉపేంద్రాచారి, తోగిటి నాగాచారి, బాణాల శ్రీనివాసచారి, కోండూరి రామకృష్ణచారి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు అనుమతి తీసుకోవాలి



**ముదిగొండ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :**

ముదిగొండ మండలంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు ముదిగొండ ఎస్సై జి నరేష్ ఆదివారం అవగాహన నిర్వహించారు. గణేష్ విగ్రమాల ప్రతిష్ట కోసం సంబంధిత అధికారుల దగ్గర నుండి ముందుగా అన్ని అనుమతులు తీసుకోవాలని అనుమతి కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు కమిటీ సభ్యులు యొక్క వివరాలు.... అద్యక్షుడు, కార్యదర్శి, సభ్యుల వివరాలు నిర్వాహకుల పేర్తు పొందుపరచాలని మండపం ఉంచు స్దలం ప్రైవేట్ వ్యక్తికి చెందినది. అయితే సంబంధిత వ్యక్తుల నుండి ఎటువంటి అభ్యంతరం లేదని దృవీకరణ పత్రం పొందాలని విగ్రహాలను రహదారిపై లేదా వివాదాస్పద ప్రదేశాలలో ప్రతిష్టించకూడదని పోలీసులకు దరఖాస్తు సమర్పించేటప్పుడు విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, అను మతి తీసుకున్న పత్రాలను దరఖాస్తుకి జతపరచాలని తెలిపారు. నిమజ్జనం రోజున పరిమిత సంఖ్యలో భక్తులు విగ్రహాలతో పాటు రావాలని నిమజ్జనం కోసం నిర్వాహకులు తగిన కండిషన్‌లో ఉన్న వాహనాన్ని ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని వాహనం యొక్క డ్రైవర్ మధ్య సేవించకుండా చూడాలని తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండేటట్లు చూసుకోవాలి. నిర్వాహకులు నిమజ్జనం రోజున ఊరేగింపులో పోలీసులకు సహకరించాలి. విగ్రహాల ఊరేగింపులు ఉనప్పుడు నిమజ్జనం చేస్తున్న సమయంలో క్యూ లైన్ పాటించాలి. గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తులు అందరూ భక్తి శ్రద్దలతో భగవంతుని ప్రార్ధించాలని ఏ విషయంలో కూడా అవాంచనీయ ఘటనలు జరగకుండా 9రోజులు భక్తి శ్రద్దలతో నవరాత్రులు విజయవంతం చేసుకోవాలని ముదిగొండ ఎస్సై నరేష్ తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీకి యలగొండ స్వామి రాజీనామా

**ముదిగొండ, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త :**



ముదిగొండ మండలంలోని మనం వారి కిష్టాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ప్రముఖ నాయకులు ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి బీఆర్ఎస్ పార్టీకి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్టుగా తెలిపారు. మాజీ మంత్రి తుమ్మల ప్రధాన అనుచరుడుగా పేరుపొందిన యలగొండ స్వామి తాజా రాజకీయ పరిణామాలతో తుమ్మల కాంగ్రెస్ తీర్వం పుచ్చుకోగా తుమ్మల తోనే పయనం అంటూ యలగొండ స్వామి కూడా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి ఆదివారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యత ఉత్సవాలు

**ముదిగొండ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :**



పుట్టకోటలోని బొమ్మ ఇంజనీరింగ్ కాలేజ్‌లో నడుస్తున్న ముదిగొండ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులంలో పిఈటి శ్రీనివాస్ ఆద్వర్యంలో ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని జరుపుకోన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల వైస్ ప్రిన్సిపాల్ ఎల్ ఉపేందర్ జాతీయ జెండాను ఎగుర వేసి అమర వీరుల త్యాగాలను గుర్తు చేశారు. అదే విధంగా ఉపాధ్యాయులు సునీత, యాకయ్య, ఉషారాణిలు, గురుకుల స్టూడెంట్స్ కౌన్సిల్ లీడర్స్ వినేష్, దనుష్, గోపిచంద్‌లు పాల్గొని నాయకులను పూల దండలతో స్కరించి రాబోవు తరాలకు వారి ఆశయాలను కొనసాగిస్తామిన ఉద్ఘటించారు.

## మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, ప్రతినిధులు తెల్లగొర్ల చినలింగస్వామి, యలమద్ది లెనిన్, వల్లంచెట్ల భాస్కరరావు, కడియాల నరేష్, పొన్నగాని శ్రీనివాసరావు, పీర్లెస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ వాస్తవ చరిత్రను వక్రీకరిస్తే

# చరిత్ర ద్రోహులుగా మిగులుతారు

**-తెలంగాణ సాయుధ పోరాటం గురించి మాట్లాడే పార్టీలు అది కమ్యూనిస్ట్ త్యాగాల చరిత్ర అని ఒప్పుకుంటారా**

**-సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**




భద్రాచలం ప్రభాతవార్త:

వీర తెలంగాణ సాయుధ పోరాట వాస్తవ చరిత్ర వక్రీకరిస్తే చరిత్ర ద్రోహులుగా మిగులుతారని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవంలో భాగంగా స్థానిక గోదావరి బ్రిడ్జి నుండి అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం సాయుధ పోరాట వార్షికోత్సవ సభను నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తెలంగాణ సాయుధ పోరాటం గురించి బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, పార్టీలు మాట్లాడుతున్నాయని, నిజంగా ప్రజలకు వాస్తవ చరిత్ర తెలియజేయాలని ఉద్దేశం వారికుంటే తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టు త్యాగాల చరిత్ర అని ఒప్పుకునే దమ్ము ఆ పార్టీలకు ఉందా అని ప్రశ్నించారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వాస్తవ చరిత్రను ప్రజలకు తెలియజేయకుండా బూర్జువా పార్టీలు కుట్రలు కుయుక్తులు పన్నుతున్నారని, ఈ నేపథనంయలో వీర తెలంగాణ సాయుధ పోరాట నిజమైన వారసులుగా వాస్తవ చరిత్రను ప్రలజకు వివరించాల్సిన బాధ్యత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల మీద ఉందని ఆయన తెలియజేశారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి నుండి ముక్తి కోసం సాగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు తమ ప్రాణాలర్పించి నిజాం గడీలను బద్దలు కొట్టి మూడువేల గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలను స్థాపించారని, 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేశారిన, దీనికి నాయకత్వం వహించింది కమ్యూనిస్టులే అని, చరిత్రలో ఇది దాచినా దాగని సత్యం అని ఆయన పేర్కొన్నారు. విమోచన దినం పేరుతో బిజెపి తప్పుడు చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లే కుట్రలు చేస్తుందని ఆయన ఆరోపించారు. వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందువులు పోరాడిన చరిత్రగా బీజేపీ మసిబూసి మారేడు కాయ చేస్తుందని ఆయన అన్నారు. నాటి నిజాం పరిపాలనలో కులం, మతం అనే అంశాలకు తావు లేదని, భూమి వెట్టి మాతృభాషలో విద్య లాంటి అంశాలు చుట్టే తెలంగాణ ప్రజలు పోరాటాలు చేశారిన ఆయన అన్నారు. రాజు ముస్లిం అయినప్పటికీ రాజు సంస్థానంలో పనిచేసే పటేల్ పట్వారి దేశ్‌ముక్‌లు మిందువులేనని, ప్రజలపై అత్యాచారాలు మానభంగాలు సాగించింది కూడా పటేల్ పట్వారిలు అని ఆయన తెలియజేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన వారిలో హిందువులు, ముస్లింలు ఉన్నారని, అలాగే ప్రజలను హింసించిన వారిలో కూడా ముస్లింలు, హిందువులు ఉన్నారని ఇది గమనించాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు. అందుకుని తెలంగాణ సాయుధ పోరాటం భూమి కోసం భుక్తి కోసం వెట్టి నుండి విముక్తి కోసం జరిగిందే తప్ప కులం, మతం ఆధారంగా జరిగిన పోరాటం కాదని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి సొతం తెలంగాణ సాయుధ పోరాట గురించి మాట్లాడే అర్హత లేదని ఆయన అన్నారు. ఎందుకంటే నిజాం నవాబు దాష్టికానికి బలైన కమ్యూనిస్టు కార్యకర్తల కంటే నెహ్రూ పటేల్ సైన్యం పంపించిన సైన్యం దాడిలో మరణించిన కమ్యూనిస్టు కార్యకర్తలే ఎక్కువమంది ఉన్నారని ఆయన అన్నారు. నిజంగా నెహ్రూ సైన్యం నిజాం రాజును గద్దె దించడానికి పంపిచినట్లయితే రాజభరణం పేరుతో నిజాం రాజుకు ఎందుకు ఊడిగం చేశారిన, తెలంగాణ రాష్ట్రానికి రాజు ప్రముఖ్‌గా నిజాం రాజుని ఎందుకు నియమించారో ప్రజలకు తెలియజేయాలని ఆయన ప్రశ్నించారు.

నెహ్రూ నిజాం ప్రభువుల ఒప్పందం మేరకు మాత్రమే కమ్యూనిస్టులను చంపారని తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం రాజును గడగడలాడించిన కమ్యూనిస్టులు ఢిల్లీ ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరేస్తామని భయంతో నెహ్రూ ప్రభుత్వం కమ్యూనిస్టులను నాశనం చేసే చర్యకు పూనుకుందని, ఇది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, ఎలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏజే రమేష్, కొక్కెరపాటి పుల్లయ్య, ఎంబి.నర్సారెడ్డి, కే.బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం స్వామి, ఎం.రేణుక, చిరంజీవి నాయుడు, రేపాకుల శ్రీను, నిమ్మల వెంకన్న, భూక్య రమేష్, వీర్ల రమేష్, గద్దల శ్రీను, చిలకమ్మా, వంశీ, యాస నరేష్, బత్తుల వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, బి.వెంకటరెడ్డి, వై.వెంకటరామారావు, సంతోష్, లీలావతి తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం నిరసనకు సంఘీభావం తెలిపిన తమ్మినేని

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహిస్తున్న నిరసన దీక్షకు సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంఘీభావం తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ కోసం భద్రాచలం వచ్చిన తమ్మినేని తెలుగుదేశం పార్టీ చేస్తున్న దీక్ష వివరాలను తెలుసుకొని దీక్ష స్థలం వద్దకు వెళ్లి తెలుగుదేశం నాయకులకు తన సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాల్లో వ్యక్తిగత కక్షలు మంచికావని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయుడు లాంటి ఒక విజన్ ఉన్న నాయకుడిని ఆధారం లేని కేసులను అరెస్ట్ చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులపై కేసులు పెట్టి తద్వారా లింగదీసుకోవాలని బీజేపీ ఎత్తుగడలకు రాజకీయ పార్టీలు బలి కావద్దని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతిరెడ్డి సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి.నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో తెలంగాణ నెంబర్ వన్

**-ప్రజల గుండెల్లో కొలువైన సీఎం కేసీఆర్**

**-భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి**

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**



భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మరియు పినపాక శాసనసభ్యుడు రేగా కాంతరావు భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావుతో కలిసి పరిశీలించారు. ఏఎంసీ కాలనీ, మనుబోతుల చెరువు ఏరియాలలో నిర్మాణం పూర్తి చేసుకున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి ఆర్డీవో మంగీలాల్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ .. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లను అందిస్తామని ఆయన అన్నారు. ఇండ్లులేని పేదలకు ప్రభుత్వం పూర్తి ఖర్చులతో కట్టించి ఇవ్వాలని, ప్రతి ఒక్కరికి ఒల్లు ఉండాలని మంచి ఆలోచనతో సీఎం కేసీఆర్ డబుల్‌బెడ్‌రూం పథకం గ్రామాలు పట్టణాలలో కట్టించి ఇస్తున్నారని అన్నారు. వారం రోజుల్లో పూర్తి ఇళ్ళను పంచుతామని తెలిపారు. అన్ని వర్గాల వారి అభివృద్ధికి సంక్షేమ పథకాలను అందిస్తూ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో కొలువై ఉన్నాడని బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ అందిస్తున్న సుపరిపాలనలో తెలంగాణ దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిచిందని ఆయన అన్నారు. దేశంలోనే అద్భుత అభివృద్ధి సంక్షేమంలో సకల జనుల ఆర్థికంగా ముందుకు తీసుకెళ్ళిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులే భద్రాచలం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్‌రావు గెలుపుకు కృషి చేస్తాయని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆయనను ఆశీర్వదించి మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం, ప్రభాతవార్త :



కుల మతాలకు అతీతంగా ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ వినాయక చవితి అని ఏజెన్సీ ఏరియాలో గిరిజనులకు, గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు సేవలందిస్తున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, ఆదివాసీ గిరిజనులకు విద్యార్థిని, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ఐటిడిఏ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు, సిబ్బందికి వినాయక చవితి పండుగ శుభాకాంఒలు తెలుపుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదివే గిరిజన విద్యార్థిని, విద్యార్థుల పట్ల సంబంధిత ఉపాధ్యాయులు ఇంటి వైపు దృష్టి మరల్చకుండా పాఠశాలల్లో పండుగ జరుపుకునే విధంగా చూడాలని, అందరూ సుఖశాంతోషాలతో ఉండాలని కోరుతూ మరోసారి అందరికి వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## సారపాక పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా

సారపాక, ప్రభాతవార్త :



సారపాకలోని పల్లెప్రకృతి వనాన్ని రాష్ట్ర ప్రభుత్వ విఫ్ పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పట్టణాలు, పల్లెలు, పచ్చదనం, పరిశుభ్రతతో పాటు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. పల్లె, పట్టణ పునరుజ్జీవ చర్యల్లో భాగంగా అడువులను విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు వాటి రక్షణ అదికారులతో సమన్వయం చేసుకుంటూ దట్టమైన అడవులను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని నర్సరీలు మన రాష్ట్రంలో ఉన్నాయని అన్నారు. పల్లెప్రకృతి వనాలు మొక్కలు నాటడం వల్ల గ్రామీణ ప్రజానీకానికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పార్టీ నాయకులు పూజారి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.